సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
సోమవారం | 2 సెప్టెంబర్ 2024 | పేజీలు 10

# నేడు ఎస్వీయూలో ఘనంగా వ్యవస్థాపక దినోత్సవం

## కాంతుల వెలుగులో ఎస్వీయూ పరిపాలన భవనం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం సెప్టెంబర్ 2 1954వ సంవత్సరం స్థాపించి నేటికీ 70 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వ్యవస్థాపక దినోత్సవం జరుపుకోవడానికి సర్వం సిద్ధం చేసినట్లు భోదనేతర సంఘ అధ్యక్ష కార్య దర్శులు తెలిపారు. 1984నుంచి వ్యవస్థాపక దినోత్స వాన్ని అప్పటి అధికారుల అనుమతితో నిర్వహిస్తున్నా మని, నేటికీ శ్రీ వెంకటేశ్వర

మిగతా 2లో






# రాష్ట్రానికి చంద్రబాబు, పవన్ కృష్ణార్జునులు

## ఎమ్మెల్సీ డా.కంచెర్ల శ్రీకాంత్



వివరాలు 4లో




# రిజిస్ట్రేషన్ లేని ప్రైవేటు సంస్థలు, వ్యక్తుల వద్ద చీటీలు కట్టకండి

## చిత్తూరు జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు

వివరాలు 8లో




# ప్రమాదంలో కారూరు గిరిజన పాఠశాల భవనం

- పెచ్చులూడిపోతున్న భవనం శ్లాబ్
- నాడు నేడులో పాఠశాలకు లభించని మోక్షం
- పెచ్చులూడిపోతున్న పైకప్పు
- వర్షం వస్తే జలమయమవుతున్న భవనం
- ఏ క్షణాన ఏం ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థుల్లో భయం..
- ఇదీ కారూరు గిరిజన ప్రాథమిక పాఠశాల దుస్థితి
- పట్టించుకోని అధికారులు.. విద్యార్థులకు తప్పని తిప్పలు
- ఆందోళనలో విద్యార్థులు, తల్లిదండ్రులు



వివరాలు 2లో



## వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సభకు తరలిరండి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు సోమవారం వైఎస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా ఉదయం 10 గంటలకు శ్రీకాళహస్తి పట్టణం వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొనాలని శ్రీకాళహస్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూధన్ రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనవలసిందిగా కోరారు.

## లారీ ఢీకొని యువకుడు మృతి

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** లారీ ఢీకొని ఒక యువకుడు మృతి చెందిన సంఘటన పట్టణంలో చోటు చేసుకుంది వివరాలు ఇలా ఉన్నాయి పట్టణంలోని ఎన్ఎస్పేట కు సంబంధించిన మేస్త్రీ నారాయణ కుమారుడు వేణు ప్రసాద్ 20 ఆదివారం రోజున తన పుట్టినరోజు కావడంతో తన స్నేహితులతో కలిసి ముందస్తు జన్మదిన వేడుకల్లో భాగంగా శనివారం రోజున పట్టణంలో ఒక ప్రాంతంలో డిన్నర్ చేసుకుని రాత్రి 12:30 గంటల వరకు ఉండి కేక్ కట్ చేసి తిరుగు ప్రయాణంలో తమ నివాసానికి వెళ్లడానికి పోతుండగా గోకుల్ సర్కిల్ నందు ఎదురుగా వచ్చిన లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే ఆ యువకుడు మృతి చెందడం జరిగింది. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాలకు పంచనామా నిమిత్తం తరలించడం జరిగింది. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని తెలియజేశారు.

## పండుగ వాతావరణంలో పవన్ కళ్యాణ్ జన్మదిన సంబరాలు

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** పట్టణంలో ఆదివారం పండుగ వాతావరణం నడుమ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను జనసేనాపార్టీ ఆధ్వర్యంలో అంగ రంగ వైభవంగా జరుపుకున్నారు, బస్టాండ్‌పక్కనే ఉన్న బంగ్లా ఆవరణంలో మెగా రక్తదాన శిబిరం ను నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరాన్ని నెలవల విజయశ్రీ చేతులు మీదుగా ప్రారంభించారు.



పెద్ద సంఖ్యలో యువకులు,మెగా అభిమానులు ,పవర్ స్టార్ అభిమానులు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు. అనంతరం పవన్ కళ్యాణ్ ఫోటోలతో ఉన్న బారి కేకులనుతో పాటు జనసేన నియోజకవర్గం ఇంచార్జి ఉయ్యాల ప్రవీణ్ కలిసి కేకును కట్ చేసి అందరికి పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో పార్థసారథి , జనసేన నాయకులు ఆవల రమణ, మా బాషా, జగదీశ్, రాము, దాసు, హరిబాబు తదితర జనసైనికులు పాల్గొన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ చిట్టేటి పెరుమాళ్, తెలుగుయువత అధ్యక్షులు పచ్చవ మాధవ నాయుడు, నల్లబోయిన రాజసులోచనమ్మ, బీజేపీకి చెందిన బెజవాడ విజయమ్మ పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరంలోని స్థానిక మునిసిపల్ ఆఫీస్ ఎదురుగా



గల సహనా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం యాదమరి మండలం లక్ష్మయ్య కండ్రిగ గ్రామం నందు ఉచిత వైద్యం నిర్వహించబడింది. ఈ శిబిరంలో డా.యం.మనోజ్ ప్రభాకర్ చిన్న పిల్లల వైద్యులు, డాక్టర్ భావన జనరల్ ఫిజీషియన్‌లచే చిన్న పిల్లలకు, పెద్దలకు అన్ని రకములైన వైద్య సేవలు అందించి, వివిధ రకములైన వైద్య పరీక్షలు, మందులు ఉచితంగా ఇవ్వడమైనది. ప్రధానంగా అలర్జీ, మధుమేహం, రక్తపోటు, చిన్న పల్లలలో సాధారణ సమస్యలు, పెద్దలలో నరాల సంభందిత వ్యాధులకు ఉచిత వైద్య సేవలు ఇవ్వడమైనది.ఈ కార్యక్రమంలో కుక్కలపల్లి, వరిగపల్లి, కోడిగుంట యాదమరి తదితర గ్రామముల నుండి సుమారు 225 మందికి వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు.

## బస్టాండులో సైకో స్వైర విహారం.. పలువురికి గాయాలు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** బస్టాండులో ఓ సైకో స్వైర విహారం సృష్టించడంతో పలువురికి గాయాలయ్యాయి. బాధితుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఇరికిపెంట డ్యామ్ కు చెందిన ఆదినారాయణ చిత్రలు ఆర్టీసీ బస్సులో ఉండగా అదే మార్గంలోని సూరయ్య గారి పల్లికి చెందిన రాజేష్ బస్సులోకి ఎక్కాడు బస్సులో సీటు కోసం జరిగిన గొడవలో రాజేష్ చిత్రపట్ల అసభ్యంగా ప్రవర్తించాడుదీంతో పక్కనేఉన్న ఆమె తండ్రి ఆదినారాయణ అతని అడ్డుకున్నాడు. అప్పటికే బ్లేడ్లతో కలిగి ఉన్న రాజేష్ తండ్రి కుమార్తెపై విచక్షణ



రహితంగా దాడికి పాల్పడ్డాడు బస్సు దిగి ఊడయించే ప్రయత్నం చేయడంతో పలువురు అతన్ని పట్టుకునేందుకు ప్రయత్నించారు. అయితే బస్టాండులో అతన్ని పట్టుకునేందుకు వచ్చిన చాంద్‌బాషా మహేష్‌లను సైతం బ్లేడుతో గాయపరిచాడు. ఎట్టకేలకు పాత పోస్ట్ ఆఫీస్ వద్ద స్థానికులు అతన్ని పట్టుకొని పోలీసులకు అప్పగించారు. పోలీస్ స్టేషన్లో తాము ఫిర్యాదు చేసినట్లు బాధితులు ఆదినారాయణ చిత్రాలు తెలిపారు. పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంబించారు. నిందుతుడికి 41ఎ నోటీసులు ఇచ్చి, తన తండ్రి సహాయంతో ఇంటికి పంపారు.

# ప్రమాదంలో కారూరు గిరిజన పాఠశాల భవనం

**ఓజిలి, మేజర్‌న్యూస్:** సర్కారు బడులను బలోపేతం చేస్తున్నామన్న గత వైసిపి ప్రభుత్వ పెద్దల మాటలు నీటిమీద రాతలేనని కొన్ని పాఠశాలలు రుజువు చేస్తున్నాయి. కనీస సౌకర్యాలు అటుంచితే 20 ఏండ్ల కిందట నిర్మించిన కారూరు గిరిజన ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరి దినదిన గండంగా మారింది. నాడు - నేడు పనులు ద్వారా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చి విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తామని గత రాష్ట్ర ప్రభుత్వం ఓ పక్క గొప్పలు చెబుతోంది కానీ... ఆచరణలో మాత్రం తూతూమంత్రంగా ఉందని విద్యార్థులు, తల్లిదండ్రులు చర్చించుకుంటున్నారు. మండలంలోని కారూరు గిరిజన పాఠశాలల పరిస్థితి దారుణంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు విద్యార్థుల తల్లిదండ్రులు. పూర్తి వివరాల్లోకి వెళితే పెచ్చులూడిపోతున్న పైకప్పు, వర్షం వస్తే కారిపోతున్న భవనం, ఆరుబయట నిలిచిపోతున్న నీరు, ఏ క్షణాన ఏ ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థుల్లో భయం ఇది. ఓజిలి మండలంలోని కారూరు గిరిజన కాలనీ ప్రాథమిక పాఠశాల దుస్థితి. నాడు నేడు పథకంలో విద్యాభివృద్ధికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నామని గత పాలకులు గొప్పలు చెబుతున్నా కారూరు గిరిజన పాఠశాలను మాత్రం పట్టించుకోవడం లేదని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ పాఠశాల లో దాదాపు 30 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఈ పాఠశాల



భవనం శ్లాబ్ పెచ్చులూడి పడి పోతున్నాయి. పిల్లలు గాయాలపాలవు తారేమోనని తల్లిదండ్రులు భయపడుతున్నారు. వర్షం వస్తే భవనం కారిపోతుంది. భవనం గోడలునానిపోతున్నాయి. వర్షపు నీరు బయటకు వెళ్లేందుకు సదుపాయం లేకపోవడంతో నీరంతా స్కూల్ ఆవరణలో నిలిచి పోతుంది. ప్రహరీ, బాత్రూంలో లేక విద్యార్థిని విద్యార్థులు నానావస్థలు పడుతున్నారు.దీనికి తోడు సగానికి పైగా స్లాబులు దెబ్బతినడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని బిక్కు బిక్కు మంటున్నారు విద్యార్థులు. పాఠశాలకు ప్రహరీ లేక పశువులు, కుక్కలు, పందులు పాఠశాల ఆవరణలో సంచరించడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి పాఠశాల మరమ్మతులు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# నేడు ఎస్వీయూలో ఘనంగా వ్యవస్థాపక దినోత్సవం

(మొదటిపేజీ తరువాయి)

విశ్వవిద్యాలయం బోధనేతర సంఘం ఆధ్వర్యంలోనే కొనసాగిస్తున్నామని తెలిపారు. వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించు కొని ఉద్యోగస్తులకు క్రీడలను, సాంస్కృతిక పోటీలను నిర్వహించి గెలిచిన వారికి బహుమతులను ప్రదానం చేస్తామని, 2023-24 వరకు పదవి విరమణ పొందిన బోధనేతర ఉద్యోగస్తులను ఘనంగా సత్కరించడం జరుగుతుందని చెప్పారు. ఈ వ్యవస్థాపక దినోత్సవంలో పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా ఉద్యోగులు క్రీడలలో అలాగే సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని తమ క్రీడా స్ఫూర్తిని, సాంస్కృతిక కార్యక్రమాల పట్ల వారికున్న అభిలాషని చాటుకున్నారు. ఈసారి మహిళలు ఎక్కువగా క్రీడలలో ఉత్సాహంగా పాల్గొనడం విశేషం. 2వ తారీఖున ఉదయం 10 గంటలకు విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఉన్న మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి, మా కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందన్నారు. సాయంత్రం 4.30 గంటలకు శ్రీనివాస ఆడిటోరియంలో ఆహ్లాదకర వాతావరణంలో కార్యక్రమాన్ని జరుపుకొనుటకు సర్వం సిద్ధం చేశామని తెలిపారు. విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది అలాగే అధికారులు ఎల్లవేళలా కృషి చేస్తున్న వారందరికీ పేరుపేరునా మా సంఘం తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

## నేడు జిల్లాలో విద్యా సంస్థలకు సెలవు : కలెక్టర్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా కుర్చున్న భారీ వర్షాలు నేపథ్యంలో సోమవారం జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు ముందస్తు చర్యల్లో భాగంగా జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు, జూనియర్ కళాశాలలకు ఎయిడెడ్ యాజమాన్యాల కింద నిర్వహిస్తున్న అన్ని పాఠశాలలకు సెలవు ప్రకటిస్తూ పాటించాలని ఆదేశించారు.



## సీపీఎస్‌ను వెంటనే రద్దు చేయండి

### పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి
### ఏపీ సీపీఎస్ఈఏ జిల్లా నాయకుల డిమాండ్
### కలెక్టరేట్ ఎదుట ఉద్యోగుల ధర్నా

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** పదవి విరమణ అనంతరం ప్రభుత్వ ఉద్యోగుల జీవితాల్లో ఆందోళన నింపే కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ను వెంటనే రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ కంట్రిబ్యూటరీ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు కొత్త పెన్షన్ విధానం రద్దుచేసి, దాని స్థానంలో తిరిగి పాత పెన్షన్ విధానం ను అమలు చేయాలంటే డిమాండ్ చేస్తూ జిల్లాలోని పలు ప్రాంతాల్లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులు ఆదివారం స్థానిక కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. తొలుత సిపిఎస్ ఉద్యోగులందరూ కొన్ని నల్లటి రంగు రిబ్బన్లను తమ తలలకు ధరించి, మరికొన్ని నల్లరంగు రిబ్బన్లను ఆకాశంలోకి ఎగరవేసి సెప్టెంబర్ 1వ తేదీని బ్లాక్ డేగా జరుపుకున్నారు. ఏపీ సిపిఎస్ ఈఏ జిల్లా అధ్యక్షులు



సమీర్ మాట్లాడుతూ 2004వ సంవత్సరం అనంతరం ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరిన ఉద్యోగులకు పాత పింఛన్ విధానాన్ని రద్దుచేసి దాని స్థానంలో సిపిఎస్ విధానాన్ని అమలు చేసేలా సెప్టెంబర్ 1వ తేదీన కేంద్ర ప్రభుత్వం జీవో జారీ చేయడం బాధాకరమన్నారు. ఈ నేపథ్యంలో సిపిఎస్ విధానంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు సంబంధిత సెప్టెంబర్ ఒకటో తేదీని చీకటి నిండిన రోజుగా భావిస్తూ నిరసన తెలుపుతామన్నారు. ప్రభుత్వాలు తీసుకున్న అనాలోచిత నిర్ణయాల కారణంగా తమ కష్టార్జితం, సకాలంలో తమకు దక్కే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయన్నారు. ఈ విధానం తమకు వద్దు మొర్రో అని ఓటేవు మొర పెట్టుకున్న ప్రతి సందర్భంలోనూ తమ పార్టీ ప్రభుత్వాలు అధికారంలోకి వస్తే ఈ విధానాన్ని తప్పకుండా రద్దు చేస్తామని ఆయా రాజకీయ పార్టీలు ఇచ్చిన బూటకపు హామీలతో విసిగి వేశారిపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్పిఎస్, యుపిఎస్, జిపిఎస్ విధానాలనే రకరకాల పేర్లతో తమకు నచ్చినట్టు పేర్లు మార్చి ఉద్యోగులను భ్రమలో పడేసి... ఉద్యోగులకు మేలుచేసినట్టు నటిస్తూ కొన్ని ప్రభుత్వాలు కొత్త విధానాలను తెరపైకి తీసుకు వస్తుండడం దారుణమన్నారు. పెన్షన్ అనేది తమ హక్కు అని, పాత పెన్షన్ విధానమే తమకు ముద్దని పేర్కొన్నారు. ఇకనైనా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తమ బాధను అర్థం చేసుకొని ఈ నెలలో నిర్వహించే అసెంబ్లీ సమావేశాల్లో సిపిఎస్ ను చేసి, దాని స్థానంలో ఓపిఎస్ ను ప్రకటిస్తూ జీవో జారీ చేయాలని కోరారు. కాగా ఈ కార్యక్రమంలో ఏపీ సీపీఎస్ ఈఏ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహులు అసోసియేట్ అధ్యక్షులు అమర్ ఉపాధ్యక్షులు లోకేష్ రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి సుభాలక్ష్మి, సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న మంత్రి కొండపల్లి శ్రీనివాసులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఏపీ ఎన్ఆర్ఐ సాధికారత, సంబంధాల శాఖమంత్రి కొండపల్లి శ్రీనివాసులు దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం విఐపి విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల కొండపల్లి శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ తిరుమలను రాజకీయ వ్యాఖ్యలకు వేదికగా రోజా మార్చడం సబబు కాదన్నారు. తిరుమలలో స్వామి వారి వైభవాన్ని మాత్రమే కీర్తించాలని రాజకీయ విమర్శలు తగదని తెలిపారు. ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కొరకు సీఎం చంద్రబాబుతో పాటుగా మంత్రులు, ప్రజా ప్రతినిధులు కృషి చేస్తున్నామన్నారు. తిరుమలలో విమర్శలు తీసుకోకుండాలని కోరారు.



## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**తిరుపతి నగరపాలక సంస్థ, మేజర్‌న్యూస్:** నేడు నగరపాలక సంస్థ కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు నిర్వహించనున్నామని, ప్రజలు తమ సమస్యలపై అర్జీలు అందించవచ్చని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపర్చాలని కమిషనర్ తెలిపారు.



## నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** చిత్తూరు కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంను ఉ.10 గం.ల నుండి మ.1 గం. వరకు కలెక్టరేట్‌లోని నూతన సమావేశపు మందిరం నందు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పక హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. దీనితో పాటు నియోజక వర్గ,మండల స్థాయిలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నియోజక వర్గ, మండల స్థాయి అధికారులందరూ విధిగా హాజరుకావాలని ఆదేశించారు.



## హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే చర్యలు తప్పవు ఎస్ఐ

**తడ, మేజర్‌న్యూస్:** శ్రీసిటీలో దేశ విదేశాలకు చెందిన అనేక పరిశ్రమలు ఉన్నందున ఆ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు ఉద్యోగరీత్యా పరిశ్రమలకు నిత్యం ఏదో ఒక సమయంలో బైకులలో వస్తుంటారు. అందులో భాగంగా ఆదివారం స్థానిక ఎస్సై కే.హరి ప్రసాద్ తన సిబ్బందితో కోబల్ కో సర్కిల్ వద్ద వాహనాలలో తనిఖీ చేస్తుండగా పరిశ్రమకు వచ్చే ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తుండతో వారిని ఆపి హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం చట్టరీత్యా నేరమని తప్పనిసరిగా ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని లేనియెడల వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లైసెన్స్‌లు కూడా తప్పనిసరిగా ఉండాలని లేనియెడల వారిపై కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని వాహదారులకు కౌన్సిలింగ్ నిర్వహించి వారికి తగు సూచనలు ఇచ్చారు. ఈ తనిఖీలలో పోలీసు సిబ్బంది ఉన్నారు.



## తిరుపతిలో ఒమేగా హాస్పిటల్ ప్రారంభం

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైజాగ్, భీమవరం, గుంటూరు, కర్నూల్ వంటి ప్రదేశాలలో 15సంవత్సరాలుగా క్యాన్సర్ అత్యంత ప్రాముఖ్యత సంపాదించుకున్న ఒమేగా హాస్పిటల్ తిరుపతిలో ప్రారంభమైంది. ప్రధాన కార్యాలయం హైదరాబాదులో కలదు. ఎండి వంశీ మోహన్ మాట్లాడుతూ ఈ హాస్పిటల్ నందు దయాగోస్నిస్, స్క్రీనింగ్, రేడియేషన్, మెడికల్ ఆంకాలజీ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. తిరుపతిలో బైపాస్ రోడ్డు నందు వకులమాత గుడి పరిధిలో 110బెడ్లు సామర్థ్యంతో హాస్పిటల్ ఉందన్నారు. ముఖ్యంగా క్యాన్సర్ పరీక్షలు నిర్ధారణ విషయంలో ముందు ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్ రెడ్డి, డాక్టర్ శివనాథ రెడ్డి పాల్గొన్నారు.



## రోజాపై కేసు నమోదు చేయాలి

### జగన్ ఇంటి ముందు ధర్నా చేసే ధైర్యముందా
### జనసేన నేత కిరణ్ రాయల్ డిమాండ్



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రపంచంలోనే అతి పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవారి సన్నిధిలో హత్యలు, అత్యాచారాలంటూ మాట్లాడిన రోజాపై వెంటనే కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని జనసేన నేత కిరణ్ రాయల్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులను సమావేశపరిచి మాట్లాడుతూ ఏపీలో గత వైసిపి ప్రభుత్వంచే బాధింపబడ్డ ముంబై నటి కాదంబరి జత్వానికి గత మంత్రి రోజా ఎందుకు మద్దతు ఇవ్వలేదని ప్రశ్నించారు. రాజకీయాల్లో రోజా హుందాగా వ్యవహరించాలన్నారు. రోజా రాజకీయ జీవితం ముగిసిందని విమర్శించారు. తమిళనాడు రాజకీయాల్లోనూ రోజాను అసహ్యించుకుంటున్నారన్నారు. గత ఎన్నికల్లో ఈవీఎంలు ట్యాంపరింగ్ జరిగినట్లు రోజా చేస్తున్న రాద్ధాంతం హాస్యాస్పదమన్నారు. టీటీడీ పాలక మండలి సభ్యునిగా పదవి తీసిస్తామని కోట్ల రూపాయలు దోచేసిన సజ్జల అనుచరుడు వైసీపీ మాజీ ఎంపీ భాగోతాన్ని త్వరలో బయటపెడతానని కిరణ్ మీడియాకు తెలిపారు. ఈనెల 2వ తేదీ సోమవారం జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజును ఓ పండగ వాతావరణంగా జరుపుకుంటామన్నారు. ట్రెండ్ సెట్ చేయాలంటే ఒక్క పవన్ కళ్యాణ్ అభిమానులకే సాధ్యమన్నారు. తమ జనసే నాని బర్త్‌డే నాడు హోర్డింగులు, బ్యానర్లు వద్దని పవన్ కళ్యాణ్ చెప్పినందున.. సోమవారం తిరుపతిలో పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు మొక్కలు నాటుతామన్నారు. నగరంలోని రహదారుల వెంట, ప్రధాన ప్రాంతాల్లో మొక్కలు నాటుతామన్నారు. రాగి, జొన్న, నేరేడు లాంటి పదివేల మొక్కలను నాటుతున్నట్లు తెలియజేశారు. మొక్కలు నాటాలనుకునే వారు జనశ్రేణులను సంప్రదించాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుంటామని, భవిష్యత్ తరాల కోసం మొక్కలు నాటు దామని పిలుపునిచ్చారు. ఈ మీడియా సమావేశంలో హేమ కుమార్, సుమన్ బాబు, శ్రీనివాసులు, ఆది, సాయి దేవ్, కిషోర్, వజీర్ భాషా, సుధా, సిద్దు, భాను తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క రోజులో ៖ం శాతం పెన్షన్లు పంపిణీ

### సచివాలయం రాష్ట్ర అధ్యక్షులు తోటకూర కోటేశ్వరరావు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సచివాలయం ఉద్యోగులు ఒక్క రోజులేనే పెన్షన్లు పంపిణీ పూర్తి చేశారని గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు తోటకూర కోటేశ్వరరావు ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ శనివారం ఎన్టీఆర్ పెన్షన్ భరోసా సచివాలయ కార్యదర్శుల ఆధ్వర్యంలో మొదటి రోజే 90శాతం పైగా విజయవంతంగా పంపిణీ చేయడం జరిగిందని కొన్నిచోట్ల వర్షాన్ని సైతం లెక్క చేయకుండా పెన్షన్ పంపిణీ కార్ర్యమాన్ని విజయ వంతంగా పూర్తి చేశారు. కానీ కొంతమంది ఉన్నతాధికారులు కొన్ని చోట్ల ఉదయం 5 గంటలకు 6 గంటలకు మొదలు పెట్టలేదని 9 గంటలకు 50 శాతం పూర్తి కాలేదని సచివాలయ సిబ్బందికి షోకాజు నోటీసులు జారీ చేయడం సచివాలయ సిబ్బంది మీద తీవ్రమైన ఒత్తిడిని పెంచడం వల్ల ఈ రోజు కొన్ని చోట్ల పలువురు సచివాలయ సిబ్బందికి ప్రయాణ సమయంలో ప్రమాదాలు కూడా జరిగాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పందించడం మాకు చాలా సంతోషమన్నారు. పెన్షన్ పంపిణీ మొదలు పెట్టే సమయం మీద పునరాలోచించి సచివాలయ సిబ్బంది మీద ఒత్తిడిని తగ్గించాలని మొదటి రోజునే దాదాపు పెన్షన్ పంపిణీ పూర్తి చేస్తామన్నారు.

## వైకాపా కబ్జాలపై నేడే విచారణ

### శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం రాజీవ్ నగర్‌లో శ్రీకాళహస్తి రెవెన్యూ అధికారులు సోమవారం విచారణ చేపడుతున్నట్లు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణ ప్రజ లందరూ స్వచ్ఛందంగా ఈ విచారణకు సహక రించాలన్నారు. వైయస్సార్ పార్టీ నాయకులకు భయపడకుండా గతంలో వైసిపి ద్వారా నష్టపోయిన బాధితులు అందరూ కూడా రేపు అధికారులు దృష్టికి తీసుకు వెళ్లవలసిందిగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తెలిపారు. విచారణలో ఎటువంటి రాజకీయ ప్రమేయాలు రాజకీయ ఒత్తిడిలో ఉండవని అధికారులు విచారణ జరపాల్సిందిగా ఆదేశించడం జరిగింది. నిజమైన అర్హులకు నిరుపేదలకు న్యాయం చేయడమే తమ ఉద్దేశమని తెలిపారు.



## రెండు నెలలకోసారి రక్తపరీక్షలు తప్పనిసరి చేయించాలి

### ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్స్ తిరుపతి ప్రకాశం మున్సిపల్ పార్క్ వాకర్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని తిరుపతిలోని ప్రముఖ నారాయణద్రి హాస్పిటల్ వారిచే 10 మంది వివిధ విభాగాల్లో నిష్ణాతులైన ప్రముఖ డాక్టర్లు, వారి సిబ్బందితో సౌజన్యంతో 1000 మంది వాకర్స్‌కు రక్తపరీక్షలు, ఉచిత మందుల పంపిణి నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా విచ్చేసనారు వాకర్స్ అసోసియేషన్ మాజీ గవర్నర్ ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకట రెడ్డికి పై తెలిపిన ముఖ్య అతిథులకు కార్యదర్శి గోపి అధ్యక్షతన వారందరికీ పుష్ప గుచ్చములతో దుశ్యాలువాతో వారిని సత్కరించడం జరిగినది. ఎమ్మెల్యే వైద్య శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదనంతరం పార్కులోని సమస్యల గురించి ఎమ్మెల్యేకి చెప్పామని ఆయన స్పందిస్తూ తప్పకుండా కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి కొత్తవి, అత్యధికమైన పరికరాలను అమరుస్తామని వాకర్స్ నడుచుటకు అనువైనటువంటి సౌకర్యాన్ని కల్పిస్తామని కూడా తెలియజేశారు. అంతేకాకుండా ఎమ్మెల్యే అరణి మాట్లాడుతూ ప్రతి రెండు నెలలకోసారి తప్పనిసరి రక్తపరీక్షలు చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడు కోవాలని సూచించారు. తిరుపతిలోని అన్ని పార్కులలో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఎన్నికలలో తన విజయానికి వాకర్స్ ముఖ్య భూమిక పోషించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు, జనసేన నాయకులు, వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్ ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, ప్రకాశం పార్క్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, కార్యదర్శి గోపినాథ్, కోశాధికారి వి.జగ న్నాథం, బెల్లంకొండ సురేష్, ఆస్టర్ నారాయ ణాద్రి ప్రతినిధులు డా.శ్రీధర్‌ముని, ఆనంద్ పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, **YUVASREE TALAPANENI** (New Name) previously spelled as Yuvasree Thelapaneni (Old Name) D/o Venkatesulu Naidu Talapaneni, Resident of 3-30, Bommavaripalli, Ramanaidupalli, G.D. Nellore, Chittoor District, Andhra Pradesh, India – 517125

**CHANGE OF NAME**

I, VENKATESULU NAIDU TALAPANENI (New Name), previously called as Venkatesulu Naidu Thelapaneni (Old Name) S/o Buchi Naidu Talapaneni, resident of 3-30, Bommavaripalli, Ramanaidupalli, G.D. Nellore, Chittoor District, Andhra Pradesh, India – 517125

**CHANGE OF NAME**

I, **VASANTHA TALAPANENI** (New Name) previously called as Vasantha Thelapaneni (Old Name) W/o Venkatesulu Naidu Talapaneni, resident of 3-30, Bommavaripalli, Ramanaidupalli, G.D. Nellore, Chittoor District, Andhra Pradesh, India – 517125

# ఘనంగా జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం

**- హాజరైన ముఖ్య అతిథులు ఎమ్మెల్యే పులివర్తి నాని, పసుపులేటి హరిప్రసాద్, సి ఆర్ రాజన్**




**తిరుపతిరూరల్, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండలం, పాకాల పట్టణంలో మండల జనసేన పార్టీ అధ్యక్షుడు తలారి గురునాథ్ ఆధ్వర్యంలో ఆదివారం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, జనసేన పార్టీ నాయకులు పసుపులేటి హరిప్రసాద్, చిత్తూరు జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు సి ఆర్ రాజన్ లు జనసేన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన అతిధులకు శాలువాలు కప్పి గజమాలతో ఘనంగా సత్కరించారు. యువత తపాకాయలు కాలుస్తూ... మహిళలు హారతులతో దిష్టి తీసి ఘనంగా ఆహ్వానం పలికారు. ఆంజనేయ స్వామి గుడి నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ కార్యాలయాన్ని రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు. ముఖ్య అతిధులు ఒక్కొక్కరుగా చంద్రగిరి నియోజక వర్గంలో జరుగుతున్న అభివృద్ధి గురించి ప్రస్తావించారు. అందరూ మాట్లాడిన తర్వాత చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ 20,25 సంవత్సరాలు కలిసి జనసేన, తెలుగుదేశం పార్టీ పనిచేస్తాయని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. 40 వేలకు పైగా దొంగ ఓట్లు, మెజారిటీ వచ్చిన 43 వేల ఓట్లు కలుపుకుంటే 83 వేలకు పైచిలుకు మెజారిటీతో మనం గెలిచామని ఎమ్మెల్యే అన్నారు. మండల స్థాయి సమస్యలనే కాకుండా గ్రామస్థాయి సమస్యలు కూడా నేనే దగ్గరుండి పరిష్కరిస్తానని అన్నారు. కలిసికట్టుగా ఉన్న మనందరిని ఏదో ఒక విభేద అభిప్రాయాలతో విడగొట్టాలని చూస్తున్నారు. ఎన్‌డిఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు ప్రతి ఒక్కరు కలసికట్టుగా పని చేయాలని నాని అన్నారు. మీకు ఏ సమస్య వచ్చినా మీలో కుటుంబ సభ్యుడిగా నేను ముందుండి సమస్య పరిష్కరిస్తానని పేర్కొన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో ఇంతటి అఖండ విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ దేవర మనోహర్, దశరథ నాయుడు, తిరుపతి జనసేన పార్టీ మహిళా నాయకురాలు సుభాషినిలు, పాకాల జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి, ఎన్డీఏ కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ఇతరులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు

**- ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్య మంత్రి కొణెదల పవన్ కళ్యాణ్‌కి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద రావు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియ జేశారు. సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి తమ్ము డుగా, హీరోగా సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టినప్పటికీ తనకంటూ పేరు ప్రఖ్యాతలను సొంతం చేసుకున్నారని చెప్పారు. తన నటన ద్వారా ఎంతో మంది అభిమా నులను సొంతం చేసుకున్న పవన్ కళ్యాణ్ ప్రజాసేవ చేయాలని సంక ల్పించి, రాజకీయాలలోకి అడుగుపెట్టారని, ఈ క్రమంలోనే ఉన్నత లక్ష్యంతో జనసేన పార్టీని స్థాపించారని ఆయన గుర్తు చేశారు. 10 సంవత్సరాల పాటు ప్రజలతో మమేకమైన పవన్ కళ్యాణ్, ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని, ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారని. వారి ఆశీస్సులతో 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పిఠాపురం ఎమ్మెల్యేగా గెలుపొందారని ప్రసాద రావు వివరించారు. అంతే కాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఆంధ్ర ప్రదేశ్ అభ్యున్నత కోసం డిప్యూటీ సీఎం హోదాలో అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. సక్సెస్ అందుకున్న పవన్ కళ్యాణ్, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరిన్ని జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## నైతిక విలువలతో కూడిన విద్యా విధానాన్ని అమలు చేయాలి

**- ఏపీటీఎఫ్ 1938 రాష్ట్ర అధ్యక్షులు హృదయరాజు డిమాండ్**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** నైతిక విలువలతో కూడిన విద్యా విధానాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 1938 రాష్ట్ర అధ్యక్షులు, ఏపీ జేఏసీ సెక్రటరీ జనరల్ హృదయరాజు డిమాండ్ చేశారు. ఏపీటీఎఫ్ 1938 ఏర్పడి 80 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని చిత్తూరు నగరం కట్టమంచి శాంతారఘురామన్ కళ్యాణ మండపంలో ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు 20 వ జిల్లా విద్య వైజ్ఞానిక మహా సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష హృదయరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ చిరంజీవి హాజరయ్యారు. ఏపీటీఎఫ్ 1938 జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం కిరణ్ కుమార్, కే చిట్టిబాబు ఆధ్వర్యంలో మహా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హృదయరాజు, చిరంజీవి ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించారు. ఏపీటీఎఫ్ 1938 ఆవిర్భావం నుంచి ఉపాధ్యాయుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ జాతీయ విద్యా విధానాలను అమలు చేస్తూ విద్యను నీరుగార్చే ప్రయత్నాలు చేస్తుండడం దారుణం అన్నారు. ఇప్పటికి లక్ష మందికి పైగా పిల్లలు బడి బయట ఉన్నారని, వారిని బడిలోకి చేర్చే ప్రయత్నాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేయకపోవడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. ఇలాంటి పోకడలను అడ్డుకునేందుకు తమ సంఘం ఆది నుంచి పోరాటాలు చేస్తూనే ఉందన్నారు. వచ్చే అక్టోబర్ నెల 6 ,7, 8 తేదీల్లో విజయనగరంలో రాష్ట్రస్థాయి మహా సదస్సుల నిర్వహణ ఉంటాయన్నారు. అదే క్రమంలో సంబంధిత తేదీలోగా అన్ని జిల్లాల్లో మహా సదస్సులను పూర్తి చేస్తామన్నారు. అనంతరం సంఘం అభివృద్ధికి తీసుకోవాల్సిన అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంఈఓ ఏ సెల్వరాజ్, ఏపీటీఎఫ్ 1938 రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు నాదముని, రాష్ట్ర ఆదనపు కార్యదర్శి చెంగల్రాయమందడి, జిల్లా గౌరవ అధ్యక్షులు వరదరాజులు నాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు అమరనాథరెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు గిరిబాబు, జిల్లా అదనపు కార్యదర్శి షమీర్, జిల్లా కార్యదర్శులు ఉదయ్ కుమార్, లత, శివరంజని, రాష్ట్ర జిల్లా స్థాయి నాయకులు, అధిక సంఖ్యలో ఏపీటీఎఫ్ 1938 సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి చంద్రబాబు, పవన్ కృష్ణార్జునులు

**- ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్**




**కుప్పం, మేజర్‌న్యూస్:** ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇద్దరు కృష్ణార్జునులా కలిసి ముందుకు వెళ్తున్నారని, వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ భంగం కలిగించకూడదని తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. ఆదివారం కర్ణాటక రాష్ట్రం కె.ఆర్ పురంలో బెంగుళూరు టిడిపి ఫోరం 11వ వార్షికోత్సవ (నవశకం) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుప్పం టిడిపి నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, రాష్ట్ర మంత్రి సవితమ్మ, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, శాసనసభ్యులు గురజాల జగన్మోహన్, శాసనసభ్యులు సురేంద్రబాబు డాక్టర్ సురేష్ బాబు, చెన్నై టీడీపీ ఫోరమ్ చంద్ర, రావి మోహన్ తదితరులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ... నవశకం... మంచి రోజులు వచ్చేశాయి కార్యక్రమానికి అవకాశం ఇచ్చిన బెంగళూరు టిడిపి ఫోరం సభ్యులకు కృతజ్ఞతలు... తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు గారిని అత్యంత భారీ మెజారిటీతో గెలిపించి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చేసేందుకు యువత ఎంతగానో కష్టపడ్డారు అన్నారు. తెలుగుదేశం పార్టీలో యువతకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. బెంగళూరు ఫోరం సభ్యులు టిడిపి అధినేతపై ఎంతో అభిమానంతో ఎన్నికల సమయంలో ముందుకొచ్చి రాష్ట్రానికి విజనరీ నేతను ముఖ్యమంత్రి చేసుకునేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కుప్పంలో రానున్న రోజుల్లో నూతన తరాన్ని ఎంపిక చేసినందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. బెంగళూరు ఫోరం సభ్యులు ఎన్నికల సమయంలో ఒక కమిట్మెంట్ తో పని చేశారన్నారు. వైకాపా ఐదేళ్ల అరాచక పాలనతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని, రానున్న రోజులు మంచి రోజులని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమంకి పెద్దపీఠం వేస్తామన్నారు. రాష్ట్రంలోని యువతకు ఉద్యోగాలు లక్ష్యంగా అనేక పరిశ్రమలు తీసుకొస్తామన్నారు. రాష్ట్రానికి నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అవ్వగానే పారిశ్రామికవేత్తలు పరిశ్రమలో పెట్టేందుకు రాష్ట్రానికి వస్తున్నారని, అది కేవలం చంద్రబాబు బ్రాండ్ అన్నారు. ప్రభుత్వం చేసే అభివృద్ధి కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తెలియపరచవలసిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వైసీపీ చేసే చౌకబారు విమర్శలకు కౌంటర్ ఇచ్చేందుకు యువత సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

# ఎస్వీయులో బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలి

**- బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవితకు తెలుగు యువత విజ్ఞప్తి**

**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాయలసీమకే ప్రతిష్టాత్మకమైన శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో బిసిస్టడీ సర్కిల్ ని ఏర్పాటు చేయాలని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఆనంద్ గౌడ్, పత్తిపాటి వివేక్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం బెంగళూరులో ఓ కార్యక్రమానికి హాజరైన బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవితకు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ రాయలసీమలోని అత్యధిక మంది విద్యార్థులు తిరుపతి కేంద్రంగా విద్యను అభ్యసిస్తున్నారని, అయితే పోటీ పరీక్షలకు సివిల్, గ్రూప్ వంటి పరీక్షలకు చదువుకోవడం కోసం ప్రభుత్వం ప్రోత్సాహం ఇవ్వాలని కోరారు. అలాగే బీసీ స్టడీ సర్కిల్ ను ఎస్ వి యూనివర్సిటీలో ఏర్పాటు చేయాలని, తద్వారా ఎందరో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రోత్సాహాన్ని అందుతుందని మంత్రికి తెలియజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి సవిత బీసీ స్టడీ సర్కిల్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి ఏర్పాటుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.



## ఘనంగా రాజనాల బండతిరునాళ్ల



**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** సత్యప్రమాణాలకు నిలయమైన శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం రాజనాల బండపైన అంగరంగ వైభవంగా తిరునాళ్ల జరిగింది. ఉదయం ఆరు గంటల నుండి స్వామి వారికి అభిషేకాలు జరిపారు. ఉదయం నుండి స్వామివారి దర్శనం కోసం భక్తులు క్యూకట్టారు. ఐతే ఆంధ్రప్రదేశ్ నుండినే కాకుండా ఇటు తమిళనాడు, అటు కర్ణాటక నుండి కూడా భక్తులు స్వామి వారి దర్శనం కోసం వచ్చారు. ఇక్కడ పూర్వకాలం నుండి సత్య ప్రమాణాలకు నిలయమని, ఎవరైనా ఏదైనా తప్పుచేసి ఒప్పుకోక పోతే రాజనాల బండపై ప్రమాణం చేయడానికి, దొంగతనం జరిగినప్పుడు ఇంటికొక మనిషి వచ్చి రాజనాల బండపై ప్రమాణం చేసేవారు. అలా తప్పు చేసిన వాళ్ళు కనీసం రాజనాల బండపైకి కూడా రాకుండా మధ్యలోనే తప్పు ఒప్పుకునేవాళ్ళు ఇలా ప్రతి శనివారం ఇక్కడ ఎన్నో సత్యప్రమాణాలు చేస్తుంటారు, ఎన్నో దొంగలించబడిన వస్తువులు లభించిఉంటాయి. ఇక్కడ ప్రతి శ్రావణమాసం చివరి ఆదివారం ఇక్కడ తిరునాళ్ల జరుగుతుంది. మధ్యాహ్నం పోకమాను ఎక్కడం ఉంటుంది. అనంతరం ఉట్టి కొట్టడం తర్వాత కొండపైన గల లక్ష్మి నరసింహాస్వామి, శ్రీ వీరాంజనేయ స్వామి వారి ఉత్సవ విగ్రహాలు ఊరేగింపు ఉంటుంది.



## చంద్రబాబుతోనే గ్రామ పంచాయతీలు అభివృద్ధి

**- పంచాయతీరాజ్ చాంబర్ సెక్రటరీ పి సుబ్రహ్మణ్యం**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రామ పంచాయతీలు కేంద్రం ఇచ్చిన 7600 కోట్ల రూపాయలు గ్రామ పంచాయతీ నిధులు అప్పటి వైసీపీ ప్రభుత్వం వివిధ పథకాలకు దారి మళ్లించడం జరిగింది. దాని ఫలితంగా గ్రామ పంచాయతీలు అభివృద్ధి కుంటుపడింది. గ్రామ పంచాయితీ సర్పంచ్ లు అనేక ఇబ్బందులు పడ్డారు. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామ పంచాయతీలు అభివృద్ధి కి 2600 కోట్ల రూపాయలను మొదటి దశగా విడుదల చేసి గ్రామ పంచాయతీలు అభివృద్ధికి తోడ్పడ్డారు. ఈ కారణంగా ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్ సెక్రటరీ పామంజి సుబ్రహ్మణ్యం అమరావతిలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని పంచాయతీరాజ్ చాంబర్ సెక్రటరీ పి సుబ్రహ్మణ్యం కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పంచాయతీలు అభివృద్ధి పథంలో అడవాలంటే చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమవుతుందని, పరిపుష్టిగా అభివృద్ధి చెందడం చంద్రబాబు అభిమాతమని తెలిపారు.

## దేశ వ్యాప్తంగా టీడీపీ ఫోరం ఏర్పాటు చేయాలి

**చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** దేశ వ్యాప్తంగా టీడీపి ఫోరం ఏర్పాటు చేయాలని చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అన్నారు. ఆదివారం కర్ణాటక రాష్ట్రం బెంగుళూరు నగరంలోని స్థానిక




కె.ఆర్.పురం నందు గల ఏంటిబి శుభ మెరు కళ్యాణమంటప నందు టీడీపీ ఫోరం 11వ వార్షికోత్సవ కార్యక్రమం చిత్తూరు నియోజక వర్గ ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పెనుగొండ ఎమ్మెల్యే మంత్రి సవితమ్మ, ఎమ్మెల్సీలు రాంభూపాల్ రెడ్డి, కంచర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా బెంగళూరు టిడిపి ఫోరం వారు పార్టీకి సంబంధించిన అనేక కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నందుకు వారిని కొనియాడారు. గత సంవత్సరం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు సమయంలో బెంగళూరు టిడిపి ఫోరం వారు నిర్వహించిన నిరసన కార్యక్రమాల ద్వారా దేశం లోనే కాక ప్రపంచ స్థాయిలో ఉవ్వెత్తున ఎగిసిన నిరసనలకు స్ఫూర్తిగా నిలిచినందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బగిడి గోపాల్, చంద్రశేఖర్, మోహన్ చౌదరి టీడీపి ఫారం సభ్యులు పాల్గొన్నారు.

## నేడు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవు : కలెక్టర్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు, జూనియర్ కళాశాలకు సోమవారం సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున చిత్తూరు జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు, జూనియర్ కళాశాలకు ప్రభుత్వ శెలవు దినంగా ప్రకట ిస్తున్నట్లు కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.

## వినాయక మహోత్సవ కరపత్రాలు ఆవిష్కరణ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఈనెల ఏడు నుంచి తొమ్మిదో తేదీ వరకు జరిగే వినాయక చవితి సామూహిక నిమజ్జనోత్సవాలకు ప్రజలను శ్రీవరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ ఆహ్వానించారు. ఈ మేరకు ఆదివారం వినాయక మహోత్సవ కమిటీ కార్యాలయంలో ఆహ్వాన కరపత్రాలను ఆదివారం వినాయక మహోత్సవ కమిటీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే ఎం సుగుణమ్మ, తుడా మాజీ చైర్మన్ జి నరసింహ యాదవ్, మబ్బు దేవనారాయణ రెడ్డి, ఊకా విజయ కుమార్, కమిటీ ప్రతినిధులు సామంచి శ్రీనివాస్, పి నవీన్ కుమార్ రెడ్డి, జి భానుప్రకాష్ రెడ్డి పాల్గొని కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్ మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా ఆధ్యాత్మిక నగరంతిరుపతిలో అందరి సహకారంతో వినాయక చవితి,సామూహిక నిమజ్జనోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న సంగతిని గుర్తు చేశారు. ఈ ఏడాది కూడా మరింత ఘనంగా ఉత్సవాలను నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఇందుకు అన్ని ప్రభుత్వ శాఖలు, పట్టణ ప్రముఖులు, అన్ని వర్గాల ప్రజల సహకారం అందివ్వాలన్నారు. మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, తుడా మాజీ చైర్మన్ నరసింహ యాదవ్ లు మాట్లాడుతూ గత 23 ఏళ్లుగా వినాయక చవితి, సామూహిక నిమజ్జన ఉత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహిస్తున్న వినాయక మహోత్సవ కమిటీని అభినందించారు. ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఈ ఏడాది ఉత్సవాలు పూర్తి స్థాయిలో విజయవంతం కావాలని ఆకాంక్షించారు. అందుకు తమ సహకారం ఉంటుందని పేర్కొన్నారు. భానుప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ దేశం లోని ప్రధాన నగరాలకు దీటుగా తిరుపతిలో గత 23 ఏళ్లుగా వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతమైన ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించుకుంటున్నామన్నారు. ఇందుకు సహకరిస్తున్న టిటిడి,నగరపాలక సంస్థ, తుడా, పోలీస్ తదితర ప్రభుత్వ శాఖలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా కమిటీ కార్యాలయంలో ఉభయ దాతలు దాము, వంశీ, హేమంత్, బాలాజీ ల ఆధ్వర్యంలో జరిగిన వినాయకుని పూజా కార్యక్రమంలో అతిధులు పాల్గొని తీర్థ,ప్రసాదాలను స్వీకరించారు. కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలోఆర్ సి మునికృష్ణ, గుండాల గోపీనాథ్, రుద్ర కోటి సదాశివ, ఎస్విఎం వెంకటేశ్, కరాటే శ్రీనివాస్, చెన్నం నవీన్, సుబ్బు రాయల్, హేమ, కిరణ్, బాలభాస్కర్, ఎంవి సాయిప్రసాద్, వంశిరెడ్డి, బాబు, రోషన్, ఆనంద్, హరి, మహేష్, స్మార్ట్ బుజ్జి, ఆముదాల వెంకటేశ్, వేణుగోపాల్ నాయుడు, మునిరత్నం, హేమంత్ కుమార్, బాలాజీ పాల్గొన్నారు.

## అక్టోబర్ 3 నుండి శ్రీ కనకదుర్గాదేవి ఆలయంలో దసరా మహోత్సవాలు



**పలమనేరు, మేజర్ న్యూస్:** స్థానిక పాతపేట ఎస్టి కాలనీలో శ్రీ కనకదుర్గాదేవి ఆలయ అభివృద్ధి కమిటీ సమావేశం ఆదివారం ఉదయం దేవాలయంలో జరిగింది. ఈ ఏడాది అక్టోబర్ 3వ తేదీ నుండి దసరా మహోత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్ల గురించి ఆలయంలో చేయాల్సిన పూజా కార్యక్రమాలు హెూమాల గురించి చర్చించారు. భక్తులందరూ ఈ కార్యక్రమాలలో పాల్గొని సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. దసరా ఉత్సవాల నిర్వహణ కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కె.వి రమణ, సిపి ప్రకాష్, కె.ఎన్. రత్నమ్మ, కేఎన్. వెంకటేశులు తేజ, సోమశేఖర్, కే యన్ నేతాజీ, కే.యస్. తిరుమలరావు, యువరాజ్, ధనలక్ష్మిసురేష్, బి.జి. రమేష్ ,చంద్రమ్మ, , విజయలక్ష్మి, కన్నయ్య,పవన్, సెల్వి బాలవర్ధి రాజు, రైల్వే మొగిలప్ప, నీలమ్మ, రాజేష్ భార్గవి, డాక్టర్ అరుణ్, గడ్డూరు నరేష్ తెలియజేశారు.అక్టోబర్ 3 నుంచి 12 వరకు దసరా మహోత్సవాలు జరగనున్నాయి. ఇందులో భాగంగా అక్టోబర్ 3న బాలా త్రిపుర సుందరీదేవిగా 4న గాయత్రీదేవిగా, 5న అన్నపూర్ణ దేవిగా, 6న లలితా త్రిపుర సుందరీదేవిగా , 7న మహాచండీ గా , 8న మహాలక్ష్మీ దేవి గా 9న సరస్వతి దేవి, 10న దుర్గాదేవి, 11న మహిషాసురమర్ధిని, 12న రాజరాజేశ్వరీ దేవి, అమ్మవారిని అలంకరిస్తారని ఆలయం కమిటీ సభ్యులు తెలిపారు.ఇప్పటి దాకా ఆలయంలో జరిగిన అభివృద్ధి పనులకు సహకరించిన లేట్ కెఎన్ వెంకటేశులు కుటుంబ సభ్యులకు కౌన్సిలర్ కేఎం నాగరాజు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కాణిపాక బ్రహ్మోత్సవాలకు అమర్‌కు ప్రత్యేక ఆహ్వానం



**పలమనేరు, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలకు విచ్చేయాలని పలమనేరు ఎమ్మెల్యే ఎన్. అమర్నాథ్ రెడ్డిను ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఆ మేరకు పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్, ఆలయ ఈవో గురుప్రసాద్ తదితరులు ఆదివారం వారి స్వగృహానికి విచ్చేసి ఆహ్వాన పత్రికను అందించారు. ఈ నెల 7 నుంచి 27 వరకు జరగనున్న కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణలతో ఆహ్వాన పత్రికను అమర్నాథ్ రెడ్డి దంపతులకు అందించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాణిపాకం టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు దొరబాబు చౌదరి, కాణిపాక ఆలయ మాజీ చైర్మన్ మణి నాయుడు, మాజీ సర్పంచ్ మధు, పట్నం గోపి యాదవ్, యాదమరి సుభాష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## శరవేగంగా చెరువు పనులు

**- రైతుల ఆందోళనతో కదిలిన అధికార యంత్రాంగం**

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని చిల్లకూరు పంచాయతీ లోని చిల్లకూరు చెరువు కట్ట పనులను శరవేగంగా జరుగుతున్నాయి. గత కొన్ని సంవత్సరాలనుండి చిల్లకూరు చెరువు ఆయకట్టు సుమారు 1700 ఎకరాలు ప్రతి ఏటా నీట మునుగుతూ రైతులు తీవ్రంగా ఆర్థికంగా నష్టపోతున్నారు.గతంలో రైతులు చెరువుకు గతంలో ఎన్ని సిమెంట్ గోతాలతో అడ్డుకట్ట వేసేందుకు ఎన్ని సార్లు



ప్రయత్నం చేసిన విఫలం అయ్యేది.దీంతో రైతులు గత వైసీపీ ప్రభుత్వంలో రైతులు తమ సమస్యను అధికారులు వివరించగా అధికారులు సానుకూలంగా స్పందించి టెండర్ రూపంలో పనులు చేసుకోమని స్థానిక నాయకులకు పనులు మంజూరు చేసారు.పనులు మంజూరు కావడంతో కాంట్రాక్టర్ లు పనులు మొదలు పెట్టగా ఇసుకకు బిల్లులు లేవని ఆపివేయడంతో పని రెండు మూడు రోజులు ఆగిపోయింది.ఈ సందర్భంగా రైతులు ఆందోళనకు దిగారు సరైన పత్రాలతో చిల్లకూరు చెరువు కట్ట పనులు చేస్తుంటే అధికారులు అడ్డుకున్నారని తీవ్రంగా మండిపడ్డారు.పత్రికలో వార్తలు ప్రచురణ కావడంతో జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ప్రభుత్వ ఆదేశాలు మేరకు జరుగుతున్న పనులకు ఎవరు అడ్డు రాకూడదని చిల్లకూరు చెరువు కట్ట పనులు వెంటనే జరిగే విధంగా మండల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా ఆదివారం నాడు అధికారులు పర్యవేక్షణలో జరుగుతున్న చిల్లకూరు చెరువు కట్ట పనులను ఇరిగేషన్ ఇంజనీర్ అసిస్టెంట్ మహేష్ చెరువు కట్ట వద్దకు చేరుకొని చెరువు పై జరుగుతున్న పనులను వారు పరశీలించారు.చక చక జరుగుతున్న చెరువు పనులతో రైతులు అనందంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## తల్లీపిల్లల ఆరోగ్యంపై అవగాహన

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గాంధీనగర్‌లోని వసంత లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ అండ్ రిసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో తల్లీపిల్లల ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వనిర్వహించారు. ఈ ప్రాజెక్టు యొక్క ప్రధాన లక్ష్యం బీపీఎల్ కుటుంబాలకు ఆరోగ్య పరిరక్షణ, మద్దతును అందించడం. ఈ కార్యక్రమంలో తల్లులు, పిల్లల ఆరోగ్య సమస్యలను గుర్తించేందుకు వివిధ రకాల




స్క్రీనింగ్, డయాగ్నస్టిక్ సేవలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది తల్లులు, పిల్లలు, 100 మంది వృద్ధులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందించారు. చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ మాల్యాద్రి, గైనకాలజిస్టు డా. విజయలక్ష్మి, జనరల్ ఫిజీషియన్ డా. సంపత్ పాల్గొని, వైద్య సేవలను అందించారు. ఈ ఆరోగ్య ప్రాజెక్టు ద్వారా పేద ప్రజలకు అత్యవసర ఆరోగ్య సేవలు అందించారు. పేద ప్రజల ఆరోగ్య సంరక్షణకు అవసరమైన మద్దతును అందిస్తూ, వసంత లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ అండ్ రిసెర్చ్ సెంటర్ సమాజానికి తన సేవలను కొనసాగిస్తోందని నిర్వాహకులు తెలిపారు.

## నూతన ఫించన్ విధానాలు కాదు పాతదే ముద్దు




**గూడూరు, మేజర్‌న్యూస్:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగులకు నూతన ఫించన్ విధానాలు కాకుండా పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని ఉద్యోగ సంఘా లు డిమాండ్ చేస్తున్నాయి. ఆదివారం ఆర్డీఓ కార్యాలయం వద్ద ఎపిటిఎఫ్ 1938 ఆధ్వర్యంలో నూతన పెన్షన్ విధానానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి ఎస్‌కె బాబు మాట్లాడుతూ అన్యాయమైన నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి అందరికి ఆమోదయోగ్యమైన పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు ఎం జయపాల్ రెడ్డి ఉద్యోగ విరమణ అనంతరం ఉద్యోగికి భద్రత లేకపోవడం అన్యాయమన్నారు. గూడూరు మండల అధ్యక్షులు ఆ. భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ వృద్ధాప్య పెన్షన్ కంటే తక్కువ వచ్చే నూతన పెన్షన్ విధానానికి స్వస్తి పలకాలన్నారు. ప్రధాన కార్యదర్శి బి శివకుమార్ మాట్లాడుతూ వరల్డ్ బ్యాంకు షరతులకు తలొగ్గి 35 ఏళ్ళు ప్రజలకు సేవ చేసిన ప్రభుత్వ ఉద్యోగికి ఇచ్చే పెన్షన్‌ను షేర్ మార్కెట్ తో అనుసంధానించడం చాలా అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో సైదాపురం మండల అధ్యక్షులు చంద్రశేఖర్, శివప్రసాద్, కోటేశ్వరరావు, మురళి, లోకానాధం, చంద్రశేఖర్, బెంజమిన్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర భారతిలో ఉచిత కంటి వైద్య శిబిరం

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** రెండవ పట్టణ పరిధిలోని స్వర్ణాంధ్ర భారతి జూనియర్ కళాశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఆదివారం ఉదయం హారిక కంటి వైద్యశాల డాక్టర్ హారిక రెడ్డి మల్లెమాల విద్యార్థులకు కంటి పరీక్షలు చేసి అవసరమైన విద్యార్థులకు ఐ డ్రాప్స్ పంపిణీ చేశారు. ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించినందుకు కళాశాల ప్రతినిధులు డాక్టర్ హారిక రెడ్డి మల్లెమాల కృతజ్ఞతలు తెలియచేశారు. డాక్టర్



హారిక రెడ్డి మల్లెమాల మాట్లాడుతూ విద్యార్థులకు కంటి వైద్య సేవలు ఎపుడు అవసరమైనా అందుబాటులో ఉంటామన్నారు. కళాశాల డైరెక్టర్లు నిరంజన్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి రేణుక తదితరులకు ధన్యవాదాలు చెప్పారు. అనంతరం కళాశాల యాజమాన్యం హారిక రెడ్డిని ఘనంగా సత్కరించారు.

## గంజాయి మత్తులో బిహారీ వ్యక్తి హల్ చల్



**గూడూరు, మేజర్‌న్యూస్:** గంజాయి మత్తులో అఘాయిత్యానికి పాల్పడ పోయిన వ్యక్తిని స్థానికుల అప్రమత్తతో పెద్ద ప్రమాదం తప్పింది. గత నెల రెండో వారంలో పంశ్చిమబెంగాల్‌కు చెందిన కార్మికుడు పట్టణంలోని పోలీస్ కానిస్టేబుల్‌పైనే దాడి చేసిన సంఘటన మరవక ముందే మరో కార్మికుడు దాడి యత్నం చేయడం సంచలనం కలిగిస్తోంది. ఉపాధి కోసం వస్తున్న కార్మికులు మత్తు పదార్థాలకు బానిసలైసైకోలుగా మారి ఊపిరి తీస్తున్నారు. గూడూరు రెండవ పట్టణం పరిధిలోని సిరామిక్ కాలేజి వద్ద కత్తితో బిహారీ వ్యక్తి హల్ చల్ చేయడం ఆందోళన కలిగించింది. అదే సమయంలో ఒక చిన్నారి అప్రమత్తం చేయడంతో పెద్ద ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. అప్పమ్మత్తమైన స్థానికులు కత్తి లాక్కోవడంతో, ఇళ్లలోకి దూరి రాళ్ళదాడి చేశారు. ఎట్టకేలకు నిందితుడిని పట్టుకుని గూడూరు రెండో పట్టణ పోలీసులకు అప్పగించారు. స్థానిక పరిశ్రమల్లో ఎలాంటి గుర్తింపు లేకుండా వందల సంఖ్యలో ఇతర రాంష్ట్రాల నుంచి వస్తున్న కార్మికులు మత్తు పదార్థాలకు బానిసలై అసంఆఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నా తగిన చర్యలు తీసుకోవడంలో అధికార యంత్రాంగం విఫలం అవుతోంది.

# శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే జేవీవీ లక్ష్యం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ప్రజల్లో నెలకొన్న మూఢ విశ్వాసాలను పారదోలి శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే లక్ష్యంగా జన విజ్ఞాన వేదిక కృషి చేస్తోందని జేవీవీ జిల్లా కార్యదర్శి రెడ్డప్ప అన్నారు. స్థానిక వివేకా నంద ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో ఆదివారం జన విజ్ఞాన వేదిక జిల్లా ప్లీనరీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత ప్లీనరీ సమావేశాలకు పై సమీక్ష, పురో గతిపై చర్చించారు. భవిష్యత్తు కార్యాచరణ పై ప్రణాళిక రచించారు. అనంతరం సమావేశా నికి ముఖ్య అతిథిగా హాజరైన రెడ్డప్ప మాట్లా డుతూ సమాజంలో నెలకొన్న సామాజిక అంతరాలు, మూఢ విశ్వాసాలను తొలగించేం దుకు జన విజ్ఞాన వేదిక రాజీలేని పోరాటాలు చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందేనన్నారు. అంతేకాకుండా పిల్లల్లో దాగివున్న సృజనాత్మ కతను వెలికి తీసేందుకు ప్రత్యేక చెకుముకి టాలెంట్ టెస్టులు నిర్వహించి పెద్ద ఎత్తున ప్రోత్సాహకాలు అందిస్తున్నామని అన్నారు. ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా పిల్లలకు చెకుముకి టాలెంట్ టెస్టులు నిర్వహిస్తున్నా మని స్పష్టం చేశారు అనంతరం చెకుముఖి టాలెంట్ టెస్ట్ గోడ పత్రికలను ఆవిష్కరిం చారు. జెవివి రాష్ట్ర నాయకులు నాగేశ్వర రావు, గ్రామీణ శాస్త్రవేత్త చంద్రశేఖర్, జెవివి జిల్లా నాయకులు ఎస్ ఎం షరీఫ్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య, యుటిఎఫ్ నాయకులు శ్రీనివాసులు, చెంగయ్య, కుప్పస్వామి, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.




## ఉపాధిహామీ పథకంపై సామాజిక తనిఖీ, సమీక్ష సమావేశం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్ :** మండల వెలుగు సమైక్య కార్యాలయం ఆవరణలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంపై 17 విడత సామాజిక తనిఖీలపై సమీక్ష సమావేశం సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు వెలుగు మీటింగ్ హాల్ నందు జరుగుతుంది... ఈ సమావేశానికికనుక ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు సర్పంచ్ లు పంచాయతీరాజ్ ఏ ఈ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సర్వ శిక్ష అభియాన్ ఏ ఈ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయితి కార్యదర్శులు అందరూ తప్పక హాజరు కావలెను ఎంపిడిఓ లక్ష్మీపతి ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా సుశాంత్ కృష్ణ జన్మదిన వేడుకలు



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని ఆర్ధమాల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పాలచూరు నరేంద్ర యాదవ్, మంజుల దంపతుల కుమారుడు సుశాంత్ కృష్ణ పుట్టినరోజు వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయుడుపేట పట్టణంలోని మేరీ వృద్ధాశ్రమంలోని పేదలు, వృద్ధులు సుశాంత్ కృష్ణ పుట్టినరోజు కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం సుశాంత్ కృష్ణ తాత తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాలచూరు సుబ్బరామయ్య ఆధ్వర్యంలో మేరీ వృద్ధాశ్రమంలో పేదలకు పెద్ద ఎత్తున అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూళ్లురుపేట టిడిపి ఇన్చార్జి మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం పెళ్లకూరు మండల టిడిపి మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య టిడిపి సీనియర్ నాయకులు దామెర ప్రసాద్ నాయుడు నేలవల్లి సిద్దులయ్య నాయుడు తదితరులు సుశాంత్ కృష్ణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో చక్రపాణి ముత్యాలయ్య తదితరులు ఉన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు జయప్రదం చేయండి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ వ్యాప్తంగా నియోజకవర్గ ఇన్చార్జి వినుత కోటా చంద్రబాబు ఆధ్వర్యంలో జనసేన జెండా ఆవిష్కరణ రక్త దాన శిబిరం, కేక్ కటింగ్, క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించనున్నారు. కనుక జనసేన పార్టీ నాయకులు. కార్యకర్తలు ఈ కార్యక్రమానికి విచ్చేసి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు విజయవంతం చేయాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో స్వచ్ఛత పఖ్వాడా

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠ శాలలు, కళాశాలల్లో సెప్టెంబరు ఒకటి నుంచి 15వ తేదీ వరకు స్వచ్ఛత పఖ్వాడా కార్యక్రమాలు. 1న ప్రతిజ్ఞ 2న తల్లిదండ్రుల సమావేశం 3న పారి శుధ్యంపై జాగ్రత్తలులి 4న గ్రామాల సందర్శనలి 6న నీటి సంరక్షణలి7న పరిశుభ్రతపై పోటీలు, 9న చేతుల శుభ్రతలి 11న వ్యక్తిగత శుభ్రత 12న స్వచ్ఛత పఖ్వాడా ఎగ్జిబిషన్, 13, 14తేదీల్లో భవిష్యత్తు ప్రణాళిక, 15న బహుమతుల ప్రదానం ప్రతిరోజు తప్పనిసరిగా నిర్వహించాలి.

## దివ్యాంగుల హక్కులపై అవగాహన

**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఆశా జ్యోతి దివ్యాంగుల సేవ సంఘం పలమనేరు పట్టణ కార్యాలయంలో ఆదివారం రమేష్ అధ్యక్షతన దివ్యాంగుల హక్కులపై అవగాహన కార్యక్రమంలో నిర్వ హించారు. జాతీయ మానవ హక్కులు, అవినీతి నిర్మూలన పలమనేరు సంస్థ జిల్లా అధ్యక్షులు డి.వి. మునిరత్నం ముఖ్య అతిథిగా హాజరై దివ్యాంగుల హక్కుల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో సకలాంగుల కంటే వికలాంగులకు ప్రత్యేకమైన చట్టాలు, హక్కులు రాజ్యాంగంలో పొందుపరిచారని వివ రించారు. హక్కుల సారాంశాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకొని హక్కులను ప్రశ్నిస్తూ అభివృద్ధి వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. పోటీ సమాజంలో సకలాంగులతో సమానంగా వికలాంగులు పోటీపడి హైటెక్నాలజీతో ముందంజలో ఉన్నారని గుర్తు చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగుల కోసం అనేక సంక్షేమ, సబ్సిడీ పథకాలు విడుదల చేస్తున్నప్పటికీ వాటిలో అతి తక్కువ మంది మాత్రమే లబ్ధి పొందుతున్నారన్నారు. ప్రభుత్వాల ద్వారా విడుదలయ్యే పథకాలను పూర్తిస్థాయిలో అందుకోవాలంటే ఐక్యమత్యంగా ఉండాలన్నారు. కొన్ని చోట్ల వికలాంగుల్లోనే దళారులు ఉన్నారని వారి మాయమాటలను నమ్మి మోసపోకుండా కొన్ని మెలుకువలు పాటించాలన్నారు. దివ్యాంగులు అంగవైకల్యం కలిగి ఉంటారే తప్ప వారికి మంచి హృద యం, త్యాగం, ఆప్యాయత అనురాగాలు, పుష్కలంగా ఉంటాయని, వికలాంగత్వాన్ని మనసులో పెట్టుకోకుండా ధైర్యముతో జీవించాల న్నారు. భవిష్యత్తులో ఆశాజ్యోతి దివ్యాంగుల సంఘం చేసే కార్యక్ర మాలు, పోరాటాల్లో జాతీయ మానవ హక్కుల సంస్థ పాల్గొని వారి హక్కుల కోసం పోరాడుతామని భరోసా కల్పించారు. ఈ కార్యక్ర మంలో అధ్యక్షురాలు సుబ్బమ్మ, కోశాధికారి హరికృష్ణ, గోవిందు, సుజాత, పర్జాన్ బి, రామానాయుడు, దివ్యాంగులు పాల్గొన్నారు.



## మంత్రి సంధ్యారాణిని కలిసిన కూటమి నాయకులు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణిని కూటమి నాయకులు ఆదివారం తిరుమలలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో గంగాధర నెల్లూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ యుగంధర్, రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యదర్శి ముని చంద్రారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు ధర్మారెడ్డిలు ఉన్నారు.



# ఘనంగా బాలకృష్ణ స్వర్ణోత్సవ వేడుకలు

## స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ అమరావతి సర్కిల్ యూనియన్ డే వేడుకలు



**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ అమరావతి సర్కిల్ ఐదవ వార్షికోత్సవం ఆదివారం తిరుపతి మాడ్యూల్ తిరుపతి రీజియన్ వారి ఆధ్వర్యంలో లో తిలక్ రోడ్డు బ్రాంచ్ నందు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తిరుపతి జిల్లా నుంచి ఎస్బిఐ అవార్డు స్టాఫ్ 250 మందికి పైగా హాజరు అయ్యారు. ఈ కార్యక్రమానికి యూనియన్ నాయకులు వైస్ ప్రెసిడెంట్ కామ్రేడ్ వివి ప్రసాద్, డీజీఎస్ కామ్రేడ్ కేవీఎస్ఎన్ మూర్తి, ఏజిఎస్ కామ్రేడ్ కె గిరిధర్, రీజినల్ సెక్రటరీ కె శ్రీకాంత్, స్టాఫ్ సొసైటీ ప్రెసిడెంట్ పి సురేష్ హాజరు అయ్యారు. డీజీఎస్ కేవీఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ యూనియన్ సాధించిన విజయాలు మెంబెర్స్ వెల్ఫేర్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్టాఫ్ పిల్లలకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

## శ్రీకాళహస్తి రహదారి నుండి వాహనదారులకు ఊరట



**సూళ్లూరు పేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరు పేట నుండి శ్రీ కాళహస్తి ఆర్. అండ్ బి 'రోడ్డు సుమారు 15 కిలో మీటర్ల వరకు అధ్వానంగా తయారై వాహనదారులకు ఇబ్బందికరంగా మారింది. రోడ్డుకి ఇరుపక్కల పెద్ద పెద్ద గుంటలు ఏర్పడి ఎదురు వచ్చిన వాహనాలకు సైడు ఇవ్వలేక వాహన దారులు కష్టాలు ఇంతా ' అంతా కాదు సుమా గత ప్రభుత్వంలో ఈ రోడ్డు డబల్ రోడ్డుకి సంబందించి నిధులు కూడా మంజూరు చేశారని, అయితే కాంట్రాక్టులు పనులు చేసేందుకు మొగ్గు చూపక పోవడంతో ఆగిన రోడ్డు పనులు అయితే ఇంతలో తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రావడం సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కావడంతో ఇటీవల శ్రీహరి కోట పర్యటనలో బాగంగా పవన్ కల్యాణ్ ఇచ్చిన మాట ప్రకారం సత్యవేడు నియోజకవర్గం ఎమ్మెల్యే చొరవతో రోడ్డుకి ఇరు వైపుల గ్రావెల్ తోలి చదును చేయడంతో కొంత మేర వాహనదారులకు ఊరట లభించింది. దీంతో గతంతో పోలిస్తే గుడ్డి కన్నా వెల్ల మేలు అన్న రీతిలో వాహన దారులు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి కృతజ్ఞతలు తెలియ పరుస్తున్నారు ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని డబల్ రోడ్డు పనులు చేపట్టి రాక పోకలకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని వాహనదారులు, ప్రయాణికులు కోరుతున్నారు.

## సీఐని కలిసిన తేదేపా మండల నాయకులు



**ఓజిలి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు, మండల ప్రధాన కార్య దర్శి దాసరి నిరంజన్, తిరుపతి పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గుంటమడుగు కార్తీక్ రాజు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సగుటూరు యూనిట్ ఇంచార్జ్ బెల్లం ప్రభాకర్ నాయుడు, కురుగొండ సీనియర్ టీడీపీ నాయకులు అనుబోలు రవీంద్రారెడ్డి, మస్తాన్ నాయుడు, మస్తాన్ రెడ్డి, నాగయ్య నాయుడు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ సంగమేశ్వరరావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా నాయకులు వారికి పుష్ప గుచ్చాన్ని అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారితో మాట్లాడుతూ పేదవారికి, సామాన్య ప్రజలకు పోలిస్‌స్టేషన్‌లో న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పేద ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. అప్పుడే పోలీసు వ్యవస్థ మీద ప్రజలకు గౌరవం పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. వారి వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

**పలమనేరు, మేజర్‌న్యూస్:**




స్థానిక రిక్రియేషన్ క్లబ్ వద్ద శంకర్ నేత్రాలయ హాస్పిటల్ మిషన్ ఫర్ విజన్ చెన్నై వారి ఆధ్వర్యంలో ఆదివారం వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలకు ఉచిత కంటి వైద్య పరీక్షలుడాక్టర్ నిర్వహించారు. ఇందులో 90 మంది హాజరు కంటి ఆపరేషన్ కొరకు 50 మందిని ఎంపిక చేసినట్లువారు తెలిపారు. కంటి ఆపరేషన్లు చేయించుకున్న వారి వెంట ఆధార్ కార్డు జిరాక్స్ పట్టాదుప్పటి తీసుకురావాలనే తెలిపారు.ఆపరేషన్ చేసిన తర్వాత తిరిగి వారిసొంత గ్రామమునకు చేర్చబడును. ఈ కార్యక్రమంలో రిక్రియేషన్ అధ్యక్ష కార్యదర్శులు రామచంద్రారెడ్డి,ప్రభ,నాగరాజా,చిదంబరం బాబు, షణ్ముగం, సుబ్రహ్మణ్యం రెడ్డి, గోపాల్, సంపత్, బాలాజీ, క్లబ్ నెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** స్థానిక ఎన్టీఆర్ సర్కిల్‌లో తెలుగుదేశం పార్టీ జిల్లా సాంస్కృతి శాఖ ప్రధాన కార్యదర్శి డి అప్పిరెడ్డి యాదవ్ యమ్ మోహన్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఘనంగా నందమూరి బాలయ్య సినీ చరిత్ర 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వర్ణోత్సవాల వేడుకలను పుంగనూరు ఎన్టీఆర్ సర్కిల్ లో నిర్వహించారు ఈ కార్యక్రమానికి నందమూరి అభిమానులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు సందర్భంగా మొదట ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేసుకొని జై బాలయ్య జై జై బాలయ్య అంటూ నినాదాలు చేస్తూ టపాసులు పేల్చి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా నందమూరి బాలయ్య అభిమాన సంఘ నాయకులు డి అప్పిరెడ్డి యాదవ్, ఎం మోహన్ రెడ్డిలు మాట్లాడుతూ ఆంధ్ర ప్రజల ఆరోగ్య దైవం నందమూరి తారకరామారావు ముద్దుబిడ్డ మా అందాల బాలయ్య సినీ ప్రస్థానం 50 సంవత్సరాలు పూర్తి చేసుకుని ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా బాలయ్య కోసం అభిమానులు రాజకీయ నాయకులు సినీ పండితులు ఎంతో



ప్రతిష్టాత్మకంగా తీసుకొని బాలయ్య బిందు ఉన్న అభిమానంతో స్వర్ణ సంవత్సర వేడుకలను హైదరాబాదులో, రెండు తెలుగు రాష్ట్రాలలో ఎక్కడ చూసినా జై బాలయ్య జై జై బాలయ్య అంటూ స్వర్ణోత్సవ వేడుకలను జరుపుకున్నారు వారందరికీ మా కృతజ్ఞతలు తెలుపుతున్నాం అలాగే ఈ స్వర్ణోత్సవ వేడుకలు జరుపుకొనుటకు మేము గర్విస్తూ ఎంతో సంతోషిస్తున్నాం అన్నారు అలాగే మా నందమూరి బాలయ్య ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు మరెన్నో విజయవంతమైన సినిమాలు తీయాలని కోరుకున్నారు.

## వైద్య శిబిరం విజయవంతం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ఎంజీఎం హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఆదివారం కాటూరులో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలో దాదాపు 150 మంది పాల్గొని ఆరోగ్య సంబంధమైన సలహాలను తెలుసుకున్నారు. ఈ వైద్య శిబిరానికి బుచ్చినాయుడు కండ్రిగ సబ్ ఇన్స్పెక్టర్ విశ్వనాధనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లెల్లో ప్రజలకు ఆరోగ్య అవగాహన ఎంతో అవసరం అని వారికి కావాల్సిన ఆరోగ్య విషయంలో శ్రీకాళహస్తి ఎంజీఎం హాస్పిటల్స్ వారు చాలా రోజుల నుండి ఇలాంటి శిబిరాలు నిర్వహిస్తున్నందుకు ధన్యవాదములు తెలిపారు. ఎంజీఎం హాస్పిటల్స్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ ఎంజీఎం హాస్పిటల్స్ ప్రారంభించినప్పటి నుండి ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని కాటూరు లో నిర్వహించిన వైద్య శిబిరానికి 150 మంది పాల్గొన్నారని వారికి కావలసిన మందులు కూడా ఉచితంగా ఇచ్చామని తెలిపారు. ఎంజీఎం హాస్పిటల్స్ లో ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా అన్ని రకాలు వైద్య సేవలు ప్రముఖ ఇన్సూరెన్సులు



ద్వారా 24 గంటలు ఉచితంగా వైద్య సేవలు అందుబాటులో కలవని ప్రజలు సద్వినియోగ పరచుకోవాలని. వర్షాలు ప్రభావంతో విష జ్వరాలు సోకే అవకాశం ఉందని తగు జాగ్రత్త లు తీసుకొని అప్రమత్తంగా ఉండాలని. ఎంజీఎం హాస్పిటల్స్ లో ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా స్త్రీ సంబంధిత ఆపరేషన్ లు ఉచితంగా చేస్తారని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఎంజీఎం హాస్పిటల్స్ డాక్టర్ వివేక్ చైతన్య గుండెవైద్య నిపుణులు డాక్టర్ ఉమామహేశ్వర్ రావు చిన్న పిల్లల వైద్య నిపుణులు. డాక్టర్ లక్ష్మి ప్రసన్న స్త్రీ సంబంధిత వైద్య నిపుణులు, డాక్టర్ పవన్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు, కళాశాలలకు సెలవు : కలెక్టర్

**కుప్పం, మేజర్ న్యూస్:** సెప్టెంబర్ 2వ తేది సోమవారం చిత్తూరు జిల్లా లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు, జూనియర్ కళాశాలకు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటుపాఠశాలలకు, జూనియర్ కళాశాలకు ప్రభుత్వ శెలవు దినంగా ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## పురవీధుల్లో గరిగ ఊరేగింపు

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పట్ట ణంలోని శ్రీ ద్రౌపతి దేవి సమేత శ్రీ ధర్మరాజు స్వామి ఆలయ ప్రాంగణంలో గంగ జాతర సందర్భంగా గరిగను వివిధ పుష్పాలతో అలంకరించి డప్పు వాయిద్యాలు నడుమ పురవీధుల్లో ఊరేగించారు. ఈ ఊరేగింపు



కార్యక్రమం మూడు రోజులు పాటు నిర్వహిస్తున్నట్లు గంగ జాతర కమిటీ వారు తెలిపారు. పట్టణంలోని వీధులన్నిటిలో ఈ ఊరేగింపు ఉదయం నుంచి సాయంకాలం వరకు ఉంటుందన్నారు. అలాగే మూడవ తేదీ సాయంత్రం మంచినీళ్ల గుంట వద్ద నుంచి చాటు బండి ఊరేగింపు కార్యక్రమం అనంతరం అర్ధరాత్రి పైన బజారు వీధిలోని గంగమ్మ మండపం వద్ద గంగమ్మను ప్రతిష్టాపన చేయడం కార్యక్రమంతో గంగ జాతర కార్యక్రమం ప్రారంభమవుతుంది. 4వ తేదీ రాత్రి పాటకచేరి కార్యక్రమం కూడా ఉంటుందని వివరించారు.

## వైష్ణవీ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు



**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** మండలంలోని పుదిపట్లలో వెలసివున్న వైష్ణవీ దేవి ఆలయంలో ఆదివారం సందర్బంగా ప్రత్యేక పూజలు ,అభిషేకాలు నిర్వహించారు.అర్చకురాలు శ్రావణి ఉదయాన్నే ఆలయంలోని ఆంజనేయ స్వామి వారిని,వైష్ణవి దేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పంచామృతాభిషేకాలు చేశారు.అశేష సంఖ్య లో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.ఆమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమం లో ఆలమ నిర్మాణ దాత వినోద్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## గురువుల సత్కారంతో పులకించిన పూర్వ విద్యార్థులు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** దామలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాలుగు దశాబ్దాల క్రితం ఎస్ఎస్ 1988- 81 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు తమకు జ్ఞానభోద చేసి ఉజ్వల భవితకు తోడ్పడిన గురువులకు పాదాభివందనంతో సత్కరించి గురు భక్తిని చాటుకుని పులకించారు. పూర్వ విద్యార్థులు సుమారు 60 మందికిపైగా పాఠశాలలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి విద్య నేర్పిన గురువులను ఆహ్వానించి దుశ్శాలువలు, జ్ఞాపికలతో సన్మానించి తమ గురుతర భక్తిని చాటుకున్నారు. పాఠశాల చదువులతో పాటు ఆటలు అల్లరులు చేసిన నాటి స్నేహితులు తాతలుగా, అమ్మమ్మలుగా, నానమ్మలుగా మారిని వారిని గుర్తుపట్టి ఆత్మీయ పలకరింపులతో, నాటి జ్ఞాపకాలను కలబోసుకుంటూ పూర్వ విద్యార్థులు ఆనందభరితులయ్యారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు పుల్లూరు ఆనందయ్య, కార్యదర్శి నారాయణ, ఉపాధ్యక్షుడు సుధాకర్ నాయుడు, సహాయ కార్యదర్శి గంధం వెంకటముని, పి. సుబ్రమణ్యం, ఇ.గోవిందు, టి.రామకృష్ణ, ఎస్.చంద్రశేఖర్, మహమ్మద్ రఫీ, ఖాదర్బాషా, శ్యామల, రాధా, వరలక్ష్మి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్త జనసంద్రంగా బోయకొండ

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రముఖ శక్తి క్షేత్రమైన బోయకొండ గంగమ్మ సుదర్శించుకోవడానికి ఆంధ్ర కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో ఉదయం 6 గంటలకు బారులు తీరారు వర్షం సైతం లెక్కచేయకుండా అమ్మవారిని దర్శించుకోవడానికి మొక్కులు తీర్చుకోవడానికి ముడుపులతో క్యూలైన్లను మహిళలు అధిక సంఖ్యలో వచ్చారు. స్కూల్ విద్యార్థులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. పెదబోగము చిన్న బోగము సమర్పించే ప్రదేశాన్నికార్యనిర్వాహణ ఈఓ ఏకాంబరం సందర్శించారు. అర్చకులు గంగిరెడ్డి కృష్ణప్ప సుధాకర్ రాము రాజన్న ప్రసాద్ చిన్న గంగిరెడ్డి ఆలయ సిబ్బంది రామనాథం,వీరకుమార్, కృష్ణారెడ్డి సుధాకర్ రెడ్డి సురేందర్ రెడ్డి సూరి, తాతయ్య పాల్గొన్నారు.

# జనసేన పార్టీని మరింత విస్తరింప చేయాలి

## ఎమ్మెల్యే ఆరణి పిలుపు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాయలసీమలో గ్రామస్థాయి నుంచి నియోజకవర్గంలో స్థాయి వరకు జనసేన పార్టీని విస్తృతం చేసి బలోపేతం చేయాలని ఆ దిశగా కార్యకర్తలు, నాయకులు ప్రతి ఒక్కరు సమన్వయంతో ముందుకు వెళ్లాలని ఎమ్మెల్యే ఆరణిశ్రీనివాసులు పిలుపునిచ్చారు. జనసేన అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ముందస్తు జన్మదిన వేడుకలు తిరుపతిలోని ఓ ప్రైవేట్ కళ్యాణ మండపంలో ఆదివారం జనసేన నాయకులు వూసా మాధవరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు హాజరై భారీ కేకులు కట్ చేసి నాయకులు కార్యకర్తలు కలిసి సంబరాలు చేసుకున్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జనసేన పుట్టినరోజు సందర్భంగా వేద పండితులు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులను వెద ఆశీర్వాదం చేసి ఆశీర్వదించారు. ఇటీవల రాష్ట్రంలో జనసేన క్రియసీలక సభ్యత్వ నమోదులో నియోజకవర్గ స్థాయిలో భారీ సభ్యత్వాలు నమోదు చేసిన నాయకులకు జ్ఞాపికలు అందజేసి అభినందించి సన్మానించారు. తిరుపతి నియోజకవర్గంలో ఆరణి మదన్ మోహన్ 1047 మందికి సభ్యత్వం నమోదు చేయించి మొదటి స్థానంలో నిలవగా ఆయన స్థానంలో ఆరణి శివకుమార్ జ్ఞాపికను అందుకున్నారు. దినేష్ జైన్ 1011 మందకి సభ్యత్వ నమోదు చేసి రెండవ స్థానంలో నిలువుగా, రిటైర్డ్ తహశిల్దార్ నరసింహులు నాయుడు 771 మందిని చేర్పించి మూడో స్థానంలో నిలిచారు. 522మందిని చేర్పించి ఆముదాల వెంకటేష్ రాయల్ నాలుగో స్థానంలో 505 మందిని పార్టీలో చేర్పించి వూసా మాధవ రావు ఐదో స్థానంలో నిలవగా వీరికి ఎమ్మెల్యే జ్ఞాపిక సిల్డును అందజేశారు. ఎమ్మెల్యే ఆరణి మాట్లాడుతూ గల్లి నుంచి ఢిల్లీ వరకు తన మాట చాతుర్యంతో నిర్దేశించగల ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్ అని కొనియాడారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం తన వ్యక్తిగత పనులు పక్కన పెట్టి ప్రజా సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న రాజకీయ శ్రమజీవి అని చెప్పారు. జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదులో రాయలసీమలో తిరుపతి మొదటి స్థానంలో నిలివడంవెనుక జనసైనికుల పట్టుదల సంతోషాన్నిచ్చిందని ఎమ్మెల్యే తెలిపారు. గత ఏడాది 4,954మంది జనసేన సభ్యత్వం ఉంటే నేడు తిరుపతి నుంచి 16011మంది సభ్యత్వం తీసుకున్నారు. రాయలసీమలోని అన్ని నియోజకవర్గాలకు జనసేన పార్టీని విస్తరింప చేయాలన్నారు. జనసేన పార్టీ ఆవిర్భావం తరువాత అంచెలంచెలుగా ఎదుగుతూ వస్తోందన్నారు. 2019లో ఒక సీటు గెలిచిన జనసేన 2024లో పోటీచేసిన 21 అసెంబ్లీ, రెండు పార్లమెంట్ స్థానాలను గెలిచి దేశ ఎన్నికల చరిత్రలో రికార్డ్ నెలకొల్పిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ హరిప్రసాద్, ఆరణి శివకుమార్, కిరణ్ రాయల్, రాజారెడ్డి, కీర్తన, ఆకేపాటి సుభాషిణి, సత్యవంతుడు, నైనార్ శ్రీనివాస్, కార్పోరేటర్ సత్యనారాయణ,రాజేష్ ఆచ్చారి, ఆనంద్, నెలవాయి మురళీ కృష్ణ, పగడాల మురళి, దేవర మనోహర్, సునీల్ చక్రవర్తి, ఆర్కాట్ కృష్ణప్రసాద్, ఆనంద్, అశోక్, హేమకుమార్, హిమవంత్ పాల్గొన్నారు.







# శ్రీవారిని దర్శించుకున్న మహిళ శిశు సంక్షేమ శాఖమంత్రి

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల వెంకటేశ్వర స్వామి వారిని మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం విఐపి విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగ నాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల మహిళ శిశు సంక్షేమ శాఖమంత్రి సంధ్యారాణి మీడియాతో మాట్లాడుతూ సీఎం చంద్రబాబు పాలనలో ప్రజలు క్షేమంగా ఉన్నారన్నారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిపి, ప్రజలు సుఖఃసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 1వ తేది మొదట సారీ సీఎంగా బాధ్యతలు చంద్రబాబు చేపట్టారని గుర్తు చేశారు. నాల్గవ సారి ముఖ్యమంత్రిగా చంద్రబాబు సేవలు అందిస్తున్నారన్నారు. సంక్షేమం, అభువృద్ధి రెండు కళ్లుగా చంద్రబాబు పాలన సాగిస్తున్నారని తెలిపారు. తిరుమలలో రాజకీయం మాట్లాడటం తగదన్నారు.



# సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యత : టీటీడీ ఈఓ

**తిరుమల, మేజర్‌న్యూస్:** సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చే విధంగా టీటీడీ ప్రత్యేక చర్యలు. క్యూలైన్‌లో అన్నప్రసాదాలు, నీళ్లు అందించేలా చర్యలు చేపట్టాం.అన్నప్రసాదం కాంప్లెక్స్‌లో అన్నప్రసాదం నాణ్యత పెంచాం.వారానికి 1లక్ష 60 వేల ఎస్ఎస్డీ టైం స్లాట్ టికెట్లు కేటాయిస్తున్నాం. దళారీ వ్యవస్థను పూర్తిగా నిర్మూలనకు కృషి చేస్తున్నామన్నారు. దర్శనానికి వెళ్లలేని భక్తులు సైతం అధికంగా లడ్డులు కొనుగోలు చేస్తున్నారు. మధ్యవర్తుల అధికంగా లడ్డూలు పొందుతున్నారు. కొందరు స్టేటస్ సింబల్‌గా లడ్డు ప్రసాదాన్ని పెళ్లిళ్లలో పంచుతున్నారు. టికెట్ ఉన్న భక్తులకు కోరినన్ని లడ్డులు ఇస్తూ వచ్చాం. దర్శనానికి వెళ్లని భక్తులకు ఒక్కో పర్సన్‌కు రెండు లడ్డులు అందిస్తు వచ్చాం. రోజుకు 3.50లక్షల లడ్డులు లడ్డూ కౌంటర్ ద్వారా వితరణ చేస్తున్నాం. అందులో లక్ష లడ్డులు దళారులు తీసుకెళ్లి అమ్మేస్తున్నట్లు గుర్తించామన్నారు. సామాన్య భక్తులకు లడ్డులను అందించడానికే ఆధార్ తప్పనిసరి చేశాం. ఒక్క ఆధార్ కార్డుపై రెండు లడ్డులు ఇవ్వడం మంచి నిర్ణయం. దర్శనానికి వెళ్లిన భక్తుడికి ఒక ఉచిత లడ్డూతో పాటుగా ఎన్ని లడ్డులు కావాలన్న ఇస్తాం. దర్శనానికి వెళ్లకుండా లడ్డూలు కావాలంటే ఆధార్‌పై రెండు లడ్డులు అందిస్తామన్నారు. రోజుకు 3.5 లక్షల లడ్డూలు అందుబాటులో ఉంటాయి. ఇతర ప్రాంతాల్లో ఉన్న టీటీడీ సమాచార కేంద్రాల్లో లడ్డు వితరణకు చర్యలు తీసుకున్నామన్నారు. ఐటీ సిస్టంలో చాలా లోపాలు ఉన్నాయన్నారు. వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాం. అవుట్ సోర్సింగ్ సిబ్బంది ఒకే ఫ్యామిలీకి 1100 లడ్డులు ఇచ్చినట్లు, మరో ఫ్యామిలీకి 108 లడ్డూలు ఇచ్చినట్లు వెల్లడి అయ్యింది. మా సిబ్బంది ఎవరు ఇన్వాల్వ్ అయినా వారిపై చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓ శ్యామలరావు, అదనపు ఈఓ వెంకయ్య చౌదరి పాల్గొన్నారు.



# శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం విఐపీ విరామ సమయంలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాజేశ్వరరావు, ఏపీ హైకోర్టు రిజిస్టర్ కమలాకర్ రెడ్డి, సినీనటి హన్సికలు వేర్వేరుగా మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.







# రిజిస్ట్రేషన్ లేని ప్రైవేటు సంస్థలు, వ్యక్తుల వద్ద చీటిలు కట్టకండి

## చిత్తూరు జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు

**చిత్తూరు క్రైం, మేజర్‌న్యూస్:** అనుమతులు లేని, ప్రైవేటు సంస్థలు వ్యక్తుల వద్ద చీటీలు కట్టకండని ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు తెలిపారు. ప్రజలు తమ కుటుంబ అవసరాలు, పిల్లల చదువులు, ఆరోగ్య ఖర్చులు మరియు ఇతర ఆర్థిక అవసరాల కోసం కష్టపడి సంపాదించిన డబ్బును చిట్స్ వంటి రిజిస్ట్రేషన్ లేని, నియంత్రణ లేకపోయిన వ్యవస్థల్లో పెట్టకుండా ఉండాలని హెచ్చరించారు. అధిక లాభాల ఆశ చూపిస్తూ చీటీల పేరుతో మోసాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ఇలాంటి పథకాల్లో చేరితే వారు తమ సంపాదనను కోల్పోయే ప్రమాదం ఉందని తెలియజేశారు. ఇలాంటి మోసాలకు గురైన ప్రజలు ఆర్థికంగా భారీ నష్టాన్ని చవిచూసి, వారి కుటుంబాలు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయే ప్రమాదం ఉందని, దీని వల్ల వారిలో మానసిక ఒత్తిడులు, బాధలు పెరుగుతాయని అన్నారు. చట్టబద్ధ రక్షణ లేని పరిస్థితి రిజిస్ట్రేషన్ లేని చిట్స్‌లో డబ్బు కోల్పోతే, మీరు చట్టపరమైన రక్షణను పొందలేరు. తద్వారా ప్రజలు డబ్బును తిరిగి పొందడం చాలా కష్టసాధ్యం అవుతుందన్నారు.



జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## మద్యం దుకాణం కార్మికుల నిరసన

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేటలోని మద్యం షాపుల్లో పనిచేస్తున్న 'వర్కర్స్ 'సూపర్‌వైజర్‌లు ఆదివారం ఉదయం నిరసన ర్యాలీ చేపట్టారు. గత ప్రభుత్వంలో మద్యం షాపుల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో మా కుటుంబాలు సంతోష పడ్డారు. ప్రభుత్వం మారడంతో రాష్ట ప్రభుత్వం మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ హెూలీ క్రాస్ జంక్షన్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించానేజ తమను ఉద్యోగాల నుంచి తొలిగించి టెండర్ల ద్వారా మద్యం షాపులు మంజూరు చేస్తే 15 వేల కుటుంబాలు రోడ్డున పడతారని ఆవేదన వ్యక్తం చేశారు.



## నిత్యావసరాలు పంపిణీ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** స్థానిక హెల్పింగ్ హాండ్స్ కార్యాలయంలో 156వ ఉచిత నిత్య సరుకులు పంపిణీ ప్రత్యేక ప్రతిభావంతులకు పేదవారికి అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీకాళ హస్తి బిజెపి పట్టణ అధ్యక్షుడు గరికపాటి రమేష్, న్యాయవాది రాజేశ్వరరావు, సంస్థ అధిపతి మునీర్ భాష, సంస్థ సభ్యులు హరి, ఢిల్లీ, బాబా ఫరీద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గరికపాటి రమేష్ మాట్లాడుతూ ఇన్ని నెలలు ఈ సంస్థ పేదవారికి ప్రత్యేక ప్రతిభావంతులకు అందించడం దీనిలో భాగస్వామి అవ్వడం మరింత సంతోషంగా ఉందని తెలిపారు.

## రాస్ వృద్ధాశ్రమంలో అన్నదానం



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో ఉన్న రాస్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు తిరుపతి చెన్నారెడ్డి కాలనీకి చెందిన బి. దేవివరప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా రాస్ వృద్ధాశ్రమం నందు అన్న దానం పండ్లు స్వీట్ ఏర్పాటు చేయడం జరి గింది. ఈ కార్యక్రమానికి తండ్రి, ఈశ్వర్ తల్లి బాల భారతి, కిషోర్‌యాదవ్ కుటుంబ సమేతంగా పుట్టినరోజు జరుపుకో వడం జరిగింది. ఇటువంటి కార్యక్రమాలు ప్రతి సంవత్సరం వృద్ధాశ్రమం నందు జరుపు కోవడంతోపాటు వృద్ధాశ్రమ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని దేవి వరప్రసాద్ తెలిపారు.

## ఆన్‌లైన్‌లో వినాయక చవితి ఉత్సవాలకు అనుమతి పొందాలి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న అన్నిగ్రామాల్లో, వీధుల్లో వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించే వారికోసం రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త ఆన్లైన్ వెబ్సైట్‌ను ముందుకు తీసుకువచ్చింది. ఈ వెబ్సైట్ ద్వారా వినాయక చవితి ఉత్సవాలు నిర్వహాలకు సులభంగా అనుమతులు పొందవచ్చు.అనుమతులు కోసం అధికారుల చుట్టూ తిరగకుండా. ప్రభుత్వం ఈ వెసులుబాటు కల్పించింది. గణేష్ ఉత్సవాలు నిర్వహించే వారి ఇక పై లింకు ద్వారా వారి వివరాలు రిజిస్ట్రేషన్ చేసుకొని వినాయకచవితి ఉత్సవాలను జరుపుకోవాలని కార్వేటి నగర సీఐ హనుమంతప్ప, ఎస్ఐ శివకుమార్ తెలియజేశారు.అలాగే ఈ లింకు ద్వారా అన్ని ప్రభుత్వ శాఖలు అనుమతులు పొందడంతో పాటు మీకు అనుమతి పొందగానే ఒక కోడ్ వస్తుంది.ఆ కోడ్ ను ప్రతి వినాయక మండపం ముందు తగిలించాల్సి వస్తుంది. దీని ద్వారా మీ వద్దకు వచ్చే అధికారులకు మీ అనుమతి వివరాలు తెలుసుకుంటారని ఆయన తెలిపారు.

## మావీధికి దారి చూపండి: ఎంపీడీఓకు ఫిర్యాదు



**ఓజిలి, మేజర్ న్యూస్:** మా వీధికి దారి చూపండి అంటూ ఓజిలి ఎంపీడీవో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ దిలీప్ కుమార్ కిఫిర్యాదు చేశారు.తమ వీధిలో చాలా కాలంగా రహదారి లేదని.ఆ కాలనీకి వెళ్లే దారి వేరేవారి ఆధీనంలో ఉందని తెలిపారు. దీనిపై విచారణ జరిపి సమస్య పరిష్కారం చూపాలని పెద్ద పరియ గ్రామస్తులు, మహిళలు గోడు వెల్లబోసుకున్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కారం చెప్పాలని గ్రామస్తులు మహిళలు కోరారు. ఎంపీడీవో రజనీకాంత్ ని వివరణ కోరగా వారు ఫోన్లో మాట్లాడుతూ విచారించి చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు. సిమెంట్ రోడ్ నిర్మాణానికి అనుమతులు ఉన్నాయని ఆ రహదారిలో సిమెంట్ రోడ్లు వేయడానికి అనుమ తులు ఉన్నాయని విచారించి ఆ సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆ స్థలం ప్రభుత్వ స్థలమని గ్రామకంఠం పరిధిలో ఉందని ఆయన తెలియజేశారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**పుత్తూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని గోపాల కృష్ణాపురం ఎస్టీ కాలనీలో తిరుపతి పట్టణానికి చెందిన శ్రీ రమాదేవి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 45 మంది రోగులకు బిపి, షుగర్ వ్యాధులకు చికిత్సలు చేశారు. వైద్యశిబిరం మధ్యాహ్నం వరకు నిర్వహించారు. డాక్టర్లు వేద తేజ, డాక్టర్ విజయలక్ష్మి, తెలుగుదేశం పార్టీ పుత్తూరు రూరల్ టిడిపిఅధ్యక్షుడు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జానపద కళలను కాపాడుకుందాం

**– కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి – సిపిఐ నేత హరినాథరెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** అన్ని కళలకు జానపద కళలు మూలం. అలాంటి కళలను కాపాగడుకోవాలి. జానపద కళలను భావితరాలకు అందించాలి. జానపద కళలు అంతరించే పోయే వేళ ప్రజా నాట్య మండలి వారు ప్రజా చైతన్య జానపద కళా ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయం. ఈ ఉత్సవాలు కళాకారుల్లో కొత్త ఊపిరి పోస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ పేరొందిన కళాకారుడు. ఆయన చొరవ తీసుకుని ఏపీలో కళాకారులను ఆదుకోవాలి" అని విశాలాంధ్ర జనరల్ మేనేజరు పి.హరినాథరెడ్డి కోరారు. శ్రీకాళహస్తి పట్టణం అంబేద్కర్ భవన్ లో ఆదివారం ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా స్థాయి ప్రజా చైతన్య జానపద కళా ఉత్సవాలు నిర్వహించారు. ఈ ఉత్సవాలకు హరినాథరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జానపద కళలను భావితరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తాను చిన్నగా ఉన్నపుడు గ్రామీణ ప్రాంతాల్లో ఏల పదాలు పాడేవారన్నారు. అదేవిధంగా పొలాల్లో పని చేసేటపుడు పాటలు పాడుతూ శ్రమ మరచేవారన్నారు. పొలాల వద్ద పాటలు పాడేదానికి ప్రత్యేకంగా మనుషులు ఉండేవారని హరినాథరెడ్డి తన బాల్య జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ పాటలు అన్నీ జానపద కళారూపాల్లో బాగమేనని హరినాథరెడ్డి చెప్పారు. గతంలో ప్రసార మాధ్యమాలు ఉండేవి కాదని... అయినా జానపద కళలకు ఎంతో ఆదరణ ఉండేదన్నారు. గతంలో గ్రామీణ ప్రాంతాల్లో వీధి నాటకాలు, జక్కిక, కోలాటాలు, పండరి భజన ఎంతో ప్రాచుర్యం పొందాయన్నారు. భారతం, రామాయణం, భాగవతం వంటివి జానపద కళల ద్వారానే కళాకారులు ప్రజలకు తెలియచేసేవారన్నారు. సినిమాల రాకతో జానపద కళలకు ఆదరణ తగ్గిపోయిందని హరినాథరెడ్డి అభిప్రాయపడ్డారు. డీజే కారణంగా సాంప్రదాయ కళలు దెబ్బతింటున్నాయన్నారు. ఆదిమ మానవుని నుంచి నిన్నటి వరకు చర్మ వాయిద్యమైన డప్పు ఎంతో ప్రాచుర్యం పొందిందన్నారు. ప్రజలకు ఏ సమాచారం తెలియ చేయాలన్నా... జానపద గీతాలు ఆలపించాలన్నా డప్పు తప్పనిసరిగా అవసరమయ్యేదన్నారు.అయితే నేడు డీజేల కారణంగా డప్పు కనుమరుగు అయిందని హరినాథరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కళలకు మూలమైన డప్పు వాయిద్యం మరచి పోవడం బాధాకరమన్నారు. ఆదునిక సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందినా...గ్రామీణ కళలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలంగాణ ఉద్యమంలో జానపద కళలు కీలక పాత్ర పోషించాలయని హరినాథరెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. జానపద కళల అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలని ఆయన కోరారు. అదేవిధంగా జానపద కళాకారులకు వాయద్యాలు, వారి కళలకు సంబంధించిన సాధనాలు ఇవ్వాలని హరినాథరెడ్డి డిమాండు చేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా పని చేస్తున్న కొణిదెల పవన్ కల్యాణ్ స్వయాన ప్రముఖ కళాకారుడు అయినందున జానపద కళాకారులను ఆదుకోవడానికి ఆయన చొరవ చూపాలని హరినాథరెడ్డి విజ్ఞప్తి చేశారు. కళలను ప్రోత్సహించడానికి ప్రత్యేక ఆడిటోరియాలు నిర్మించాలన్నారు. కళలను బతికించే బాధ్యత ప్రభుత్వ్ తీసుకోవాలని ఆయన డిమాండు చేశారు. అంతకు మునుపు సినీ దర్శకులు భీమాస్ అశోక్ మాట్లాడుతూ... ప్రజా నాట్యమండలి వారు నిర్వహిస్తున్న ప్రజా చైతన్య జానపద కళా ఉత్సవాలు చూస్తుంటే తన బాల్యం జ్ఞాపకం వస్తోందన్నారు. ఆధునిక సమాజంలో గ్రామీణ సంస్కృతి, సాంప్రదాయాలు మరచి పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా నాట్యమండలి వారు ఇలాంటి ఉత్సవాలు నిర్వహించడం చాలా గొప్ప విషయమన్నారు. ఈ ఉత్సవాల్లో కళాకారులు అద్భుత ప్రదర్శన చేశారని అశోక్ కొనియాడారు. తన బాల్యంలో చూసిన వీధి నాటకాలు, కోలాటాలు, భారతం, రామాయణంతో పాటు దూరదర్శన్ ప్రసారమయ్యే జానపద కళలను ఈ సందర్భంగా అశోక్ గుర్తు చేసుకున్నారు. ప్రజా చైతన్య జానపద కళా ఉత్సవాల అనుభూతి మరువలేనని అశోక్ చెప్పారు. జానపద కళలను కాపాడుకోవాల్సిన అవసరాన్ని ఆయన తెలియచేశారు. భారతీయ సంస్కృతిని ఎవరూ మరచి పోవద్దని ఆయన సూచించారు. కళల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని అశోక్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఇక మరో సినీ దర్శకులు సోమసుందరం మాట్లాడుతూ... తాను ఇప్పటి వరకు నాలుగు సినిమాలకు దర్శకత్వం వహించానని... భవిష్యత్తులో ప్రతిభ ఉన్న కళాకారులను మరింత ప్రోత్సహిస్తానని ఆయన హామీ ఇచ్చారు. కాగా ప్రజా చైతన్య జానపద కళా ఉత్సవాల్లో బైల నాటకం, వీధి నాటకం, బ్యాండ్ సెట్, సన్నాయి, డప్పు, కోలాటం, డీజేతో పాటు వివిధ కళారూపాలు ప్రదర్శించారు. ఈ కళారూపాలు ఆహూతులను ఎంతో అలరించాయి. అంతకు మునుపు వందలాది కళాకారులు తమ వాయిద్యాలతో శ్రీకాళహస్తి పట్టణంలోని అంబేద్కర్ కూడలి నుంచి అంబేద్కర్ భవన్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శన శ్రీకాళహస్తి వాసులను ఎంతో ఆకట్టుకుంది. ఇక అంబేద్కర్ భవన్ వద్ద కళాకారులు తమ జానపద కళలను ప్రదర్శించారు. ఈ ఉత్సవాలకు తిరుపతి జిల్లా నలుమూలల నుంచి కళాకారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య, జిల్లా కార్యదర్శి నాగరాజు, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు, సీపీఐ జిల్లా కార్యదర్శి పి.మురళి, సినీ నటుడు కృష్ణ చైతన్య, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు, డిహెచ్ పీఎస్ జిల్లా కార్యదర్శి కాలయ్య, అధ్యక్షులు నాగభూషణం, బలరాం, ముకుంద, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కత్తి రవి, సీపీఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య, పట్టణ కార్యదర్శి గోపి, రూరల్ మండల కార్యదర్శి మించల శివకుమార్, తొట్టంబేడు మండల కార్యదర్శి శ్రీనివాసులు, ప్రజానాట్యమండలి కార్యదర్శి గురవయ్య, ఏఐఎస్ఎఫ్ నాయకులు ముని చందు, మహిళా సంఘం నాయకులు మంజుల, నాగభూషణమ్మ, చారులత, రత్నమ్మ, భజన గురువులు, కళాకారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రీ బ్రాహ్మణ సంఘం 10వ వార్షికోత్సవ వేడుకలు

**పలమనేరు మేజర్ న్యూస్:** పలమనేరు శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సంఘం 10వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పలమనేరు శాసనసభ్యులు ఎన్. అమరనాథ రెడ్డి హాజరయ్యారు. గంగవరం మండలం కీలపట్ల పంచాయతీ కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత శ్రీ కోనేటిరాయస్వామిని ఎమ్మెల్యే స్థానిక టిడిపి నాయకులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలను అందించి ఆశీర్వదించారు. అనంతరం కీల పట్ల గ్రామంలోని అన్నం సొసైటీ కళ్యాణ మండపం నందు వార్షికోత్సవ కార్యక్రమానికి వారు హాజరు కాగా బ్రాహ్మణ సంఘం నాయకులు వారికి ఘనంగా స్వాగతం తెలియజేశారు. బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఆలయాలలో ధూపదీప నైవేద్యాలతో పాటు అర్చకులకు అందుతున్న గౌరవ వేతనం తదితర అంశాలపై సంఘ సభ్యులు ఎమ్మెల్యేకు వివరించి పలు సమస్యలను ఆయనకు విన్నవించారు. తదనంతరం మాట్లాడిన.... ఆయన... బ్రాహ్మణ సంక్షేమానికితన వంతు కృషి చేస్తానని, బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా వారిని ఆదుకోవాలనే ఆలోచన చేసింది తెలుగుదేశం ప్రభుత్వం అన్నారు. స్థానికంగా బ్రాహ్మణ సంఘ సభ్యులకు తలెత్తె సమస్యలను పరిష్కరించేందుకు ఎప్పుడు సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం బ్రాహ్మణ సంఘ అభ్యున్నతికి తోడ్పడి విశేష సేవలు అందించిన బ్రాహ్మణ పెద్దలను ఆయన చేతుల మీదుగా సన్మానించారు. అదేవిధంగా అన్నం సొసైటీ కళ్యాణ మండపానికి సహకరించిన దాతలను సైతం ఆయన దుస్సాలువలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు కిషోర్, చంద్రమౌళి, వై.కే రెడ్డప్ప లతో పాటు స్థానిక సర్పంచ్ చంద్రశేఖర్, టిడిపి నాయకులు సోమశేఖర్ గౌడు,ప్రతాపరెడ్డి, వేణు, రాము, రవిలతో పాటు పట్టణ నాయకులు కుట్టి, గిరిబాబు, మదన్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.





# బ్యాక్ లాక్ పోస్టులను భర్తీ చేపట్టండి

**ముఖ్యమంత్రికి హరి చౌహాన్ నాయక్ వినతి**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 25వేల బ్యాక్ లాక్ పోస్టులను భర్తీ చేసి గిరిజన విద్యార్థులను ఉద్యోగ అవకాశాలు కల్పించి అండగా నిలవాలని టిడిపి గిరిజన రాష్ట్ర నాయకులు మూడే హరి చౌహాన్ నాయక్ కోరారు. ఈ మేరకు ఆదివారం విజయవాడ సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఎన్నికల్లో కూటమి విజయానికి కృషిచేసిన గిరిజనులకు నామినేటెడ్ పదవులలో సముచిత స్థానం కల్పించి అండగా నిలవాలని కోరారు. ప్రతి శాఖలో అర్హులైన గిరిజన వర్గాలకు ఉద్యోగాల కల్పనలో స్థానం తోపాటు ఎస్టీ కార్పొరేషన్ ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి రుణాలు మంజూరు చేసి వారి అభ్యున్నతకు తోడ్పాటు నివ్వాలని కోరారు. గిరిజన సమస్యలపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంలో అన్ని బ్యాక్ లాక్ పోస్టులు భర్తీ చేస్తామని, అలాగే గిరిజనులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# మహిళా చట్టాలు పటిష్టపరచాలి - ఐద్వా

**తిరుపతి. రెవిన్యూ. మేజర్ న్యూస్:** మహిళా రాష్ట్ర చైర్ పర్సన్ గజ్జల వెంకట లక్ష్మి కలసి ఐద్వా జిల్లా అధ్యక్షులు m . జయంతి మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులు, హత్యాచారాలు నిత్యకృత్యం అవుతున్నాయి, బడిలో గుడిలో, పని ప్రదేశాలలో రక్షణ లేకుండా పోతుంది, చట్టాలు పటిష్ట పరిస్తే అత్యాచారాల సంఖ్య తగ్గాలి కానీ అప్పటికప్పుడు పెలుగుతున్నాయి, ఇంత వరకు దిశ చట్టం యాప్పులకే పరిమితం ఐంది మహిళా పోలీస్ స్టేషన్ లను మహిళల సమస్యల పరిష్కారం కి ఉపయోగపడేలా చేయాలి మహిళా చట్టాలను పతిష్ట పరచాలి , ప్రతి ప్రదేశాలలో లైంగిక వేధింపుల నిరోధక కమిటీలు ఏర్పాటు చేయాలి, స్కూల్స్ లో కాలేజీ ల్లో ఆడపిల్లలతో ఎలా మెలగాలో మగపిల్లలకు కౌన్సిలింగ్ తరుచు ఇవ్వాలి, యువతను పక్కదారి పట్టిస్తున్న మద్యం గంజాయి లాంటి మత్తు పదార్థాలను అలాగే పోర్న్ సైట్ లను పూర్తిగా నిషేదించాలి అని డిమాండ్ చేశారు మెమోరాండం ఇచ్చిన వారిలో



ఐద్వా నాయకులు సత్యశ్రీ, లీలావతి, రాజ కోమలి పాల్గొన్నారు.